

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 430 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 20 ఏప్రిల్ 2026 | వెల : 4/-



## ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు

- సుప్రీంకోర్టు పాన్ ఇండియా గైడ్‌లైన్స్
- జాతీయ రహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌కు పూర్తి నిషేధం
- అనధికార దాబాలు, హోటళ్లు 60 రోజుల్లో తొలగించాలి
- 75 రోజుల్లో అమలు నివేదిక సమర్పించాలని కేంద్రానికి ఆదేశం

# ఆ ఇద్దరి పేర్లు ఆమోదించండి



- గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి
- గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని కోరిన సీఎం
- ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్
- ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది

హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాల ని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. 6 మాసాల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిసినట్లుగా తెలిసింది. దీంతో పాటు విద్యారంగానికి సంబం ధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా ముఖ్య మంత్రి కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పిడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా - మిగతా3లో



## జేఎన్‌టీయూహెచ్ తనిఖీల్లో అవినీతి పర్వం

- అడిగినంత ఇస్తేనే అనుమతికి సిఫార్సు!
- ప్రతిఏటా జేఎన్‌టీయూహెచ్ తనిఖీలు
- ఈ వ్యవహారంలో కొందరు ఆచార్యుల అక్రమ వసూళ్లు
- వారు అడుగుపెడితే రూ.4 లక్షలు ముట్టజెప్పాల్సిందే అంటూ తలలు పట్టుకుంటున్న కళాశాలల యాజమాన్యాలు

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ కళాశాలలపై జేఎన్‌టీయూహెచ్ ఆచార్యులు తనిఖీలు నిర్వహిస్తారు. ఈ వ్యవహారం కొందరు ఆచార్యులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా వర్సిటీలో కీలక పదవిలో ఉన్న ఓ ఆచార్యుడు వస్తున్నారంటే కాలేజీ యజమానులు వణికిపోతున్నారు. ఆయన కాలేజీలో అడుగుపెడితే రూ.4 లక్షలు ముట్టజెప్పాల్సిందే అంటూ - మిగతా3లో



## పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

- రెండు ట్యాంకర్ల దాడిపై ఇరాన్‌కు భారత్ హెచ్చరిక
- రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు
- ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

## మా హక్కులను కాలరాసేందుకు నువ్వెవరు?



- ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ సూటి ప్రశ్న
- ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదు
- ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు..?
- ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదు



## బాణసంచా పరిశ్రమలో ఘోర ప్రమాదం

- 22 మంది మృతి
- తమిళనాడులోని విరుద్‌నగర్‌లోని బాణసంచా పరిశ్రమలో పేలుడు
- పలువురికి తీవ్ర గాయాలు
- మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

## ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు

- ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు
- రాష్ట్రంలో ఐదారు రోజులపాటు ఉరుములు
- మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు
- గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు
- అప్పటి వరకు తేలిక పాటి, మోస్తరు వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలు, రైతులకు హెచ్చరించిన వాతావరణశాఖ



హైదరాబాద్

రాష్ట్రంలో ఐదారు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉపరితల చక్రవాత అవర్తనం, ద్రోణి, క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఉపరితల ఆవర్తనం, క్యములో నింబస్ మేఘాలు, ద్రోణి కారణంగా ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతోంది. నేటి నుంచి ఈ నెల 24 వరకు తేలిక పాటి మోస్తరు - మిగతా3లో



## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

- అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా శిక్ష అనుభవిస్తుంది
- బంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- టీఎంసీ మహిళలకు ద్రోహం చేసిందని ఆరోపణలు
- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని టీఎంసీ ఎదుర్కోవాల్సి వస్తుందని ఫైర్
- టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది

# రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి...

- తూర్పున సీఎం.. పశ్చిమాన మాజీ సీఎం
- తెలంగాణ ఉద్యమానికి కేంద్రబిందువు ఉమ్మడి కరీంనగర్ జిల్లా
- ఈ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎప్పుడూ ఎక్కువగానే ఉంటుంది
- ఇక్కడ జరిగే ప్రతీ చిన్న పరిణామం రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం



కరీంనగర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమానికి కేంద్రబిందువు. ఈ ప్రాంతంలో రాజకీయ చైతన్యం ఎప్పుడూ ఎక్కువగానే ఉంటుంది. ఇక్కడ జరిగే ప్రతీ చిన్న పరిణామం రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రంగా తెలంగాణ రాజకీయాల్లో ఈనెల 20న సోమవారం ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకోనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లా పర్యటనలు కేవలం స్థానిక రాజకీయాలకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముంది. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తూర్పు ప్రాంతాల్లో - మిగతా3లో

## 3 గంటల్లోగా ఫేక్ కంటెంట్ తొలగించాలి

- రాజకీయ పార్టీలకు ఈసీ సూచన
- 11వేలకుపైగా ఫేక్ కంటెంట్‌ల గుర్తింపు, తొలగింపు
- సీ-విజిల్‌లో వచ్చిన 3,10,393 ఫిర్యాదులకు పరిష్కారం
- ఏఐ కంటెంట్‌పై లేబుల్‌ను పెట్టాల్సిందే
- చట్టపరమైన నిబంధనలను పార్టీలన్నీ పాటించాలి

# 3 గంటల్లోగా ఫేక్ కంటెంట్ తొలగించాలి

తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన చేసింది. తమ దృష్టికి వచ్చిన 3 గంటల్లోగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నుంచి నకిలీ కంటెంట్‌ను రాజకీయ పార్టీలు తొలగించాలని పునరుద్ఘాటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మార్చి 15న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించినప్పటి నుంచి ఇప్పటిదాకా 11వేలకుపైగా ఫేక్ కంటెంట్‌లతో కూడిన సోషల్ మీడియా పోస్ట్‌లు, యూఆర్‌ఎల్‌లను గుర్తించి చర్యలు తీసుకున్నామని ఈసీ వెల్లడించింది. ఆయా ఫేక్ కంటెంట్‌లను తొలగించి, వాటిని పోస్ట్ చేసిన వారిపై పోలీసు స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయించామని ఈసీ పేర్కొంది. వీటిపై బాధ్యుల నుంచి వివరణలు, ఖండనలను స్వీకరించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. సోషల్ మీడియా, ఏఐ జనరేటెడ్ కంటెంట్‌లతో ముడిపడిన చట్టపరమైన నిబంధనలను రాజకీయ పార్టీలన్నీ తు.చ తప్పకుండా పాటించేలా ఎన్నికలు జరుగుతున్న అన్నిచోట్లా పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పింది.

**సీ-విజిల్ : 3,10,393 ఫిర్యాదుల పరిష్కారం**

మార్చి 15 నుంచి ఇప్పటివరకు తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన 3,10,393 ఫిర్యాదులను పరిష్కరించినట్లు ఈసీ తెలిపింది. వీటిలో దాదాపు 96.01 శాతం పరిష్కారాలను, ఫిర్యాదు అందిన 100 నిమిషాలలోపే సాధించామని పేర్కొంది. ప్రజలతో పాటు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సీ -విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తమకు సమాచారాన్ని అందించారని చెప్పింది.

**ఏఐ కంటెంట్‌పై లేబుల్‌ను పెట్టాల్సిందే!**

"రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రచార ప్రతినిధులు ఒకవేళ సోషల్ మీడియా వేదికల్లో ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను పోస్ట్ చేస్తే కచ్చితంగా దానికి ఏఐ జనరేటెడ్ లేదా సింథటిక్ కంటెంట్ లేదా డిజిటల్లీ ఎన్‌హ్యాన్స్‌డ్ లేదా ఏఐ ఆల్టర్డ్ కంటెంట్ అనే లేబుల్‌ను వినియోగించాలి. దీంతోపాటు ఆ పోస్ట్ చేస్తున్న సంస్థ వివరాలనూ బహిర్గతపర్చాలి. ఎన్నికల పారదర్శకత, ఓటర్ల విశ్వాసాన్ని పొందేందుకు ఇవన్నీ చేయాల్సిందే. అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉండే పోస్టులను ఐటీ చట్టం కింద నోటిఫై చేయబడిన ఐటీ నోడల్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకుంటున్నారు. అన్ని చోట్లా పోలింగ్ తేదీలకు ముందు 48 గంటల పాటు కచ్చితంగా నిశ్శబ్ద కాలాన్ని పాటించాలి. ఈ వ్యవధిలో ఏ రూపంలోనూ అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల ప్రచారం చేయకూడదు. దీన్ని మీడియా వేదికలు, టీవీ ఛానళ్లు, రేడియోలు, పత్రికలు, సోషల్ మీడియా పాటించాల్సిందే" అని ఈసీ ఓ ప్రకటనలో తెలిపింది.

**మహిళా కోటాపై ప్రధాని ప్రసంగం కోడ్ ఉల్లంఘన- ఈసీకి సీపీఎం, సీపీఐ లేఖ**

లోక్‌సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ల బిల్లుపై దేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి సీపీఎం, సీపీఐ ఆదివారం లేఖ రాశాయి. తమిళనాడు, బంగాల్‌లలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించేలా ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆ పార్టీలు ఆరోపించాయి. ఈ మేరకు ప్రధాని చేసిన ప్రసంగాన్ని భారత ప్రభుత్వ మీడియా సంస్థ దూరదర్శన్‌లో ప్రసారం చేయడంపైనా అభ్యంతరాన్ని వ్యక్తం చేశాయి. దేశ ప్రజల్లోకి రాజకీయపరమైన సందేశాన్ని పంపేందుకు ప్రభుత్వ మీడియా సంస్థను ప్రధాని వినియోగించుకోవడం అనేది స్వేచ్ఛా, పారదర్శక ఎన్నికల సూత్రానికి విరుద్ధమని సీపీఎం, సీపీఐ పేర్కొన్నాయి. మార్చి 15 నుంచే అసోం, కేరళ, బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అసోం, పుదుచ్చేరి, కేరళలలో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న, బంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఈ అన్నిచోట్లా ఓట్ల లెక్కింపు, ఫలితాల విడుదల ప్రక్రియ మే 4న జరగనుంది.

# బాణసంచా పరిశ్రమలో ఘోర ప్రమాదం

తమిళనాడులోని ఓ ప్రైవేటు బాణసంచా కర్మాగారంలో ఘోర ప్రమాదం సంభవించింది. విరుద్ నగర్ సమీపంలోని కట్టనార్‌పట్టిలో ఉన్న ఓ బాణసంచా తయారీ పరిశ్రమలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఫ్యాక్టరీలో భారీ పేలుడు జరగడంతో 22 మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బాణాసంచా పేలుడు ధాటికి కలిగిన ప్రకంపనలు 10 కి.మీ దూరం వరకు విస్తరించాయని స్థానికులు చెబుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రస్తుతం సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు ధాటికి బాణసంచా తయారీ పరిశ్రమ పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు తీవ్రతకు పరిసరాలు కంపించిపోయాయి. సమీప ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ విషాద ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆరా తీశారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాలని మంత్రులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని సూచించారు. "విరుదునగర్ జిల్లా కాటానార్‌పట్టి బాణసంచా ఫ్యాక్టరీ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సహాయక చర్యలను వేగవంతం చేయడా నికి, బాధిత కుటుంబాలను ఓదార్చడానికి గౌరవ మంత్రులు కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్, తంగం తెన్నరసులను వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని కోరాను. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించాను."

**దిగ్భ్రాంతికరం**

మరోవైపు ఈ పేలుడు ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో భారీ ప్రాణనష్టం సంభవించడం తమను ఎంతో కలచివేసిందని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని



ఆకాంక్షించారు.

**కారణం ఏమిటి?**

తమిళనాడు విరుదునగర్ జిల్లా కాటునార్‌పట్టిలో ముత్తుమాణికంకు చెందిన 'వనజ ఫైర్‌క్రాకర్' ఫ్యాక్టరీ ఉంది. దీనికి ప్రభుత్వ అనుమతి ఉంది. ఈ కర్మాగారంలోని 10కి పైగా గదులు ఉన్నాయి. వాటిలో సుమారు 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఈ రోజు సెలవు దినం అయినప్పటికీ, ఫ్యాక్టరీ ముందు భాగంలోని వరాండాలో బాణసంచా తయారీ, ముడి పదార్థాల నిర్వహణ పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే ముడి పదార్థాలు ఒకదానికొకటి రాపిడికి గురై ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు ప్రాథమిక సమాచారం. దీనితో క్షణాల వ్యవధిలోనే మంటలు ఫ్యాక్టరీ అంతటా వేగంగా వ్యాపించి భారీ పేలుడు సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఘటనలో అక్కడికక్కడే 22 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్ర గాయాలతో విరుదునగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. దీనివల్ల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాగా, ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, సహాయక దళాలు సహాయక చర్యలు చేపట్టాయి. రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిన తర్వాతే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

**ఇంతకు ముందు కూడా!**

కొన్ని రోజుల క్రితమే విరుదునగర్ సమీపంలోని వెంబకోట్టై ప్రాంతంలో జరిగిన బాణసంచా ఫ్యాక్టరీ ప్రమాదంలో నలుగురు మరణించారు. మళ్లీ అదే జిల్లాలో ఇంత భారీ స్థాయిలో ప్రాణనష్టం జరగడం స్థానిక ప్రజల్లో తీవ్ర దిగ్భ్రాంతిని, భయాందోళనలను కలిగిస్తోంది.

# ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు

దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు ప్రమాదాలకు కేంద్రాలుగా మారకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాలనాపరమైన నిర్లక్ష్యం, మౌలిక సదుపాయాల లోపాలు ప్రాణనష్టాలకు కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. రోడ్డు భద్రతను బలోపేతం చేయడానికి దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా జాతీయ రహదారులపై భారీ, వాణిజ్య వాహనాల పార్కింగ్‌పై పూర్తిగా నిషేధం విధిస్తూ కఠిన ఆదేశాలు ఇచ్చింది. 2025 నవంబర్ 2, 3 తేదీల్లో రాజస్థాన్‌లోని ఫలోడి, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాదాలకు కారణమైన వ్యవస్థాపరమైన లోపాలను పరిశీలించిన అనంతరం దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలను ప్రకటించింది. దేశంలో మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారులు కేవలం 2 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, మొత్తం రోడ్డు ప్రమాద మరణాల్లో దాదాపు 30 శాతం వాటిపైనే జరుగుతున్నాయని సుప్రీంకోర్టు గమనించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. నివారించగల కారణాల వల్ల ఒక్క ప్రాణం కూడా కోల్పోవడం రాష్ట్ర వ్యవస్థ వైఫల్యమని ధర్మాసనం స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు కేవలం ప్రాణాలను రక్షించడం మాత్రమే కాకుండా, సురక్షిత వాతావరణాన్ని కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. మానవ ప్రాణాల రక్షణ కంటే ఆర్థిక లేదా పరిపాలనా పరిమితులు ముఖ్యమవ్వవని తేల్చిచెప్పింది. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జాతీయ రహదారుల క్యారేజ్‌వే, పేవ్డ్ షోల్డర్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ వాహనాలు నిలపకూడదు. కేవలం ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్ బేలు, లే-బైలు లేదా రహదారి పక్కన ఏర్పాటు చేసిన సదుపాయాల వద్ద మాత్రమే



వాహనాలను నిలపాలి. ఈ నిబంధనల అమలుకు అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్) వినియోగించాలి. రియల్‌టైమ్ అలర్ట్‌లు, ఏఐ ఆధారిత ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలు, ఈ- చలాన్ల ద్వారా ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జాతీయ రహదారుల రైట్ ఆఫ్ వే పరిధిలో కొత్తగా దాబాలు, హోటళ్లు, వాణిజ్య నిర్మాణాలు నిర్మించడం తక్షణమే నిషేధించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇప్పటికే ఉన్న అనధికార నిర్మాణాలను 60 రోజుల్లోపు తొలగించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేసింది. హైవే భద్రతా జోన్లలో ఎలాంటి కొత్త లైసెన్సులు లేదా ఎన్‌ఓసీలు ఇవ్వాలంటే ముందుగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ లేదా పీడబ్ల్యూడీ అనుమతి తప్పనిసరి. ఇప్పటికే జారీ చేసిన లైసెన్సులను 30 రోజుల్లోపు సమీక్షించాలని సూచించింది. ప్రతి జిల్లాలో జాతీయ రహదారులు ఉన్న చోట జిల్లా స్థాయిలో రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఎన్‌హెచ్ఏఐ, పీడబ్ల్యూడీ, స్థానిక సంస్థల ప్రతినిధులు ఉండాలని పేర్కొంది. ఈ టాస్క్ ఫోర్స్ 15 రోజుల్లోపు ఏర్పాటై పనులు ప్రారంభించాలి. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది. సరైన లైటింగ్, స్పీడ్ డిటెక్టర్లు, సీసీటీవీ కెమెరాలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. హైవే పట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ మార్గదర్శకాల అమలుపై కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాల నుంచి సమాచా రం సేకరించి 75 రోజుల్లోపు సుప్రీంకోర్టుకు నివేదిక సమ ర్పించాలని ఆదేశించింది. అవసరమైతే సంబంధిత సంస్థలు పరస్పరం సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవా లని సూచించింది. మొత్తంగా, రోడ్డు భద్రతను రాజ్యాంగ బద్ధమైన బాధ్యతగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎక్కడైనా రహదారులపై నిర్లక్ష్యం వల్ల ప్రాణనష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

పార్లమెంట్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లు- 2026 ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ద్రోహం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలే శిక్షిస్తారని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ కాంగ్రెస్‌తో కుమ్మక్కై మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదాన్ని అడ్డుకుందని మండిపడ్డారు. పార్లమెంట్‌లోనూ, రాష్ట్ర అసెంబ్లీలలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఈ బిల్లును టీఎంసీ మహిళా సాధికారతకు వ్యతిరేకమనే కారణంతో అడ్డుకుందని దుయ్యబట్టారు. బంగాల్‌లోని బిష్ణుపుర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. "పార్లమెంట్‌లో టీఎంసీ మహిళలకు ఏ విధంగా ద్రోహం చేసిందో మనం చూశాం. మహిళా సాధికారతకు వ్యతిరేకం కాబట్టే రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ఆమోదాన్ని అడ్డుకునేందుకు టీఎంసీ కాంగ్రెస్‌తో కలిసి కుట్ర పన్నింది. బీజేపీ గుర్తింపు అనేది మహిళా సాధికారతతోనూ, వారి భద్రత, రక్షణతోనూ ముడిపడి ఉంది. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు బీజేపీపై తమ ఆశీస్సులను కురిపిస్తున్నారు. ఒక అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో మహిళల పాత్ర విస్తృతం కావాలని, రాజకీయాల్లోకి మరింత మంది నారీమణులు రావాలని మేము కోరుకుంటున్నాం. కానీ రాష్ట్రంలోని సోదరీమణులకు, కుమార్తెలకు టీఎంసీ ఏ విధంగా ద్రోహం చేసిందో బంగాల్ ప్రజలు మరోసారి చూశారు. రాబోయే ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని అధికార పార్టీ ఎదుర్కోవాల్సి వస్తుంది. టీఎంసీకి మహిళా సాధికారత గానీ, నారీమణులకు రిజర్వేషన్లు గానీ వద్దు" అని మోదీ పేర్కొన్నారు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం నిరాకరిస్తూ టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మోదీ ఆరోపించారు. చొరబాటుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రతి చట్టాన్ని, ప్రతి నియమాన్ని టీఎంసీ ఉల్లంఘిస్తోందని, కానీ మహిళా సాధికారతను మాత్రం వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. అలాగే మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో టీఎంసీ నిమ్నగ్నమైందని, అది రాజ్యాంగ స్ఫూర్తి గొంతునొక్కడమేనని విమర్శించారు. టీఎంసీ సర్కార్ ఏకంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును అవమానించిందని దుయ్యబట్టారు. గిరిజన వర్గాల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికార టీఎంసీకి చెందిన గూండాలు, సిండికేట్‌లకు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలకు ముందు (ఏప్రిల్ 29లోపు) పోలీసుల ఎదుట లొంగిపోవడానికి వారికి ఒక చివరి అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. మే 4 తర్వాత ఎవరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు.

**'టీఎంసీ, కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక పార్టీలు'**

"గిరిజన వ్యతిరేక పార్టీ టీఎంసీ. ప్రపంచమంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును గౌరవిస్తోంది. కానీ గిరిజన వ్యతిరేక వైఖరి కలిగిన టీఎంసీ ఆమెను అవమానిస్తోంది. బంగాల్‌కు రాష్ట్రపతి వచ్చినప్పుడు, టీఎంసీ ఆమెను ఏ విధంగా అవమానించిందో దేశమంతా చూసింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానాన్ని బంగాల్ సోదరీమణులు ఎప్పటికీ మర్చిపోరు. టీఎంసీ, కాంగ్రెస్ రెండూ గిరిజన వ్యతిరేక పార్టీలే. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపదీ ముర్ముకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టాయి. మరికొద్ది రోజుల్లో జరగబోయే బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు చరిత్రాత్మకం కానున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు టీఎంసీని అంతం చేస్తారు. ఈ వాతావరణం, ఉత్సాహం, ప్రేమ నిర్మమ్ సర్కార్ (క్రూరమైన ప్రభుత్వం) పట్ల ప్రజలకు ఉన్న ఆగ్రహానికి ప్రతీక" అని మోదీ తెలిపారు. బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత రేషన్‌తో పాటు మాతృ శక్తి భరోసా కార్డు ద్వారా ఏటా రూ. 36,000 ఆర్థిక సహాయం అందిస్తామని మోదీ తెలిపారు. మహిళలకు ఇళ్లు కట్టుకోవడానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ. 1.5 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. మహిళల భద్రత, అభివృద్ధే బీజేపీకి అత్యంత ప్రాధాన్య అంశాలని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన అసోం, త్రిపుర, ఒడిశా, బిహార్‌లలోని బీజేపీ ప్రభుత్వాల పాలనలో మహిళలు పొందుతున్న ప్రయోజనాలను టీఎంసీ ప్రభుత్వ అవినీతి కారణంగా బంగాల్ మహిళలు పొందడం లేదన్నారు. బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే పేదలకు అందే ఉచిత రేషన్‌ను దొంగిలించే సాహసం ఎవరూ చేయలేరని పేర్కొన్నారు. ఈ బంగాల్ ఎన్నికలు సరికొత్త చరిత్రను సృష్టించబోతున్నాయని స్పష్టం చేశారు. టీఎంసీ భయయుగం ముగియబోతోందన్నారు. బీజేపీ విశ్వాసయుగం ప్రారంభం కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పరిణామాలు తీవ్రంగా ఉంటాయి



**న్యూఢిల్లీ:** హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై దాడి తర్వాత ఇరాన్‌ను భారత్ హెచ్చరించింది. ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసింది. శనివారం హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకాదళం కాల్పులు జరిపిన రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదివారం ధృవీకరించారు. అయితే, ఈ కాల్పుల ఘటనలో నౌకల్లోని క్యాబిన్ అద్దాలు పగిలినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని భారత అధికారులు టెహ్రాన్‌కు స్పష్టం చేశారు. భారతీయ నౌకలు, నావికుల భద్రతను నిర్ధారించడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అక్కడి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటోందని అధికారులు వెల్లడించారు. కాగా, ఢిల్లీలోని ఇరాన్ రాయబారిని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పిలిపించింది. హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై ఇరాన్ దళాలు కాల్పులు జరుపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌కు వచ్చే నౌకలకు సురక్షిత ప్రయాణాన్ని త్వరగా పునఃప్రారంభించాలని ఇరాన్ రాయబారిని కోరింది. భారత్ ఆందోళనలను తమ దేశానికి తెలియజేస్తానని ఇరాన్ రాయబారి హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు భారత నౌకలపై కాల్పుల సంఘటనను ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి తేలికగా తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తనకు తెలియవని ఏఎన్ఐకు చెప్పారు. 'ఇరాన్, భారత్ మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి. మీరు ప్రస్తావించిన ఈ సంఘటన గురించి నాకు ఏమీ తెలియదు. అంతా సర్దుకుంటుందని, ఈ సమస్య పరిష్కారమవుతుందని మేం ఆశిస్తున్నాం' అని ఇలాహి అన్నారు.

## మా హక్కులను కాలరాసేందుకు నువ్వెవరు?



తమ అణు కార్యక్రమం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ హక్కులను కాలరాయడానికి నువ్వెవరు అని ట్రంప్‌ను సూటిగా ప్రశ్నించారు. ఇరాన్ తన అణు హక్కులను ఉపయోగించకూడదని ట్రంప్ అంటున్నారని, కానీ ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదని ఎద్దేవా చేశారు. ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు..? అని పెజెష్కియన్ నిలదీశారు. ఈ వ్యాఖ్యలను ఆదివారం ఇరానియన్ స్టూడెంట్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించగా.. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రచురించింది. ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదని పెజెష్కియాన్ స్పష్టంచేశారు. అమెరికా చర్యలు ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు. కాగా తాత్కాలిక కాల్పుల విరమణ బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో పెజెష్కియన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమ అణు హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని ఇరాన్ తేల్చిచెబుతోంది. మరోవైపు వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య అణు ఒప్పందం సహా పలు అంశాలపై రేపు మరో దఫా చర్చలు జరగవచ్చని తెలుస్తోంది. అయితే ఈ చర్చలవల్ల పెద్దగా ఉపయోగం లేదని, ఇరు పక్షాల మధ్య ఇంకా చాలా అంతరాలు ఉన్నాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ శనివారం రాత్రి తెలిపారు.

# ఆ ఇద్దరి పేర్లు ఆమోదించండి



-మొదటిపేజీ తరువాయి

లోక్‌భవన్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ యువతను,విద్యా వ్యవస్థను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం, లోక్ భవన్ కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో గవర్నర్ పలు నిర్మాణాత్మక సూచనలు చేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. విద్యార్థులు విద్యాసంస్థల్లో అడుగుపెట్టే తొలి రోజే డ్రగ్స్?కు వ్యతిరేకంగా దృఢ నిశ్చయంతో ఉండాలని గవర్నర్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ పొందే సమయంలోనే 'మేము మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం వాటిని ప్రోత్సహించం' అని విద్యార్థుల నుంచి అధికారికంగా ప్రమాణ పత్రం తీసుకోవాలని సూచించారు.

**సీఎంకు పలు కీలక సూచనలు చేసిన గవర్నర్**


విద్యాసంస్థల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కల్పించాలని, విద్యార్థులతో సామూహిక ప్రమాణాలు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి గవర్నర్? సూచించారు. మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్రస్థాయిలో చైతన్యం తీసుకురావడానికి జూన్ 12న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ లేని సమాజం ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలపై రేవంత్ రెడ్డితో గవర్నర్ చర్చించారు. కేవలం డ్రగ్స్ అంశమే కాకుండా, రాష్ట్రంలోని విద్యా రంగంలో మౌలిక వసతులు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విద్యావేత్తల పోస్టులు, ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలపై భేటీలో చర్చకు వచ్చినట్లుగా తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యా సంస్థల పనితీరు ఉండాలని పేర్కొన్నారు.

గవర్నర్ చేసిన ప్రతిపాదనల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఆయన సూచించిన విధంగా అడ్మిషన్ల సమయంలో అఫిడవిట్లు తీసుకోవడం, విద్యార్థులతో ప్రమాణం చేయించడం వంటి అంశాలను తక్షణమే అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓకార్యక్రమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్సీల నియమాకం విషయంలో**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి నెలకొన్న ఉత్కంఠను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగుతున్న మహమ్మద్ అజారుద్దీన్ పదవికి ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. రాజ్యాంగం ప్రకారం, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ కాకుండా మంత్రిగా ప్రమాణం చేసిన వ్యక్తి, ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నిక కావాలి. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30 నాటికి ఆరు నెలలు పూర్తి కానున్నాయి. ఒకవేళ ఈలోగా గవర్నర్ ఆయన ఎమ్మెల్సీ నియామక ఫైల్‌పై సంతకం చేయకుంటే, ఆయన తన మంత్రి పదవిని కోల్పోయే ప్రమాదం ఉంది.శనివారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి రాజ్యాంగపరమైన చిక్కులు రాకుండా వివరణ ఇచ్చారు. గతంలో కోర్టులో ఉన్న సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయినందున, తక్షణమే ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# రక్తసంబంధం వర్సెస్ రాజకీయ పంతం



**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ రాజకీయాలు ఇప్పుడు ఒకే రకమైన వారసత్వ యుద్ధం చుట్టూ తిరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నా.. అగ్రనేతల కుటుంబాల్లోని అన్నాచెల్లెళ్ల మధ్య తలెత్తిన విభేదాలు పార్టీల ఉనికిని, ఉమ్మడి ఓటు బ్యాంకును ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ , తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి ఎదుర్కొంటున్న ఈ చిత్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవడం వారి వల్ల కావడం లేదు. తెలుగు రాజకీయాల్లో వైఎస్సార్, కేసీఆర్ కుటుంబాలకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్న వెన్నంటి నిలిచిన చెల్లెళ్లు, ఇప్పుడు అదే అన్నలకు రాజకీయంగా సవాల్ విసురుతున్నారు. ఏపీలో వైఎస్ జగన్ జైలులో ఉన్నప్పుడు షర్మిల పాదయాత్ర చేసి పార్టీని కాపాడితే, తెలంగాణలో ఉద్యమ సమయంలో కవిత సాంస్కృతిక సారథిగా నిలిచారు. అయితే, నేడు ఏపీలో జగన్-షర్మిల మధ్య ఆస్తుల గొడవలు, రాజకీయ విభేదాలు బహిరంగమై కోర్టుల వరకు వెళ్లగా.. తెలంగాణలో కేటీఆర్-కవిత మధ్య ఆధిపత్య పోరు .. కవిత సొంత పార్టీ దిశగా వెళ్లింది. వైసీపీలో జగన్, షర్మిల మధ్య పోరు కేవలం రాజకీయమైంది మాత్రమే కాదు, కుటుంబ ఆస్తుల పంపకాల్లో తలెత్తిన విభేదాలు కూడా దీనికి ఆజ్యం పోశాయి. తల్లి విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటం పార్టీ కేడర్‌లో అయోమయాన్ని సృష్టించింది. అటు బీఆర్ఎస్‌లోనూ కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం జరిగిన ప్రతిసారీ కవిత వర్గం అసంతృప్తి వ్యక్తం చేయడం, తాజాగా ఆమె కొత్త పార్టీ పెట్టబోతూండటం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ సభ్యుల మధ్య ఉండే రహస్యాలు, లోపాలు రాజకీయ ప్రత్యర్థులకు బలమైన అస్త్రాలుగా మారుతున్నాయి. ఏపీలో షర్మిల చేసే విమర్శలను టీడీపీ, జనసేన తమకు అనుకూలంగా మలుచుకుంటుంటే.. తెలంగాణలో కవిత అరెస్ట్ లేదా ఆమెపై వచ్చే ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్ , ప్రస్తుత పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి వాడుకుంటున్నాయి. "ఇంటిని చక్కదిద్దుకోలేని వారు రాష్ట్రాన్ని ఏం చక్కదిద్దుతారు అనే విమర్శలను ఈ రెండు పార్టీలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ప్రాంతీయ పార్టీలు ప్రధానంగా ఒక బలమైన నాయకుడి చుట్టూ, ఆ కుటుంబం చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. అన్నాచెల్లెళ్లు విడిపోవడం వల్ల ఆ కుటుంబానికి ఉన్న సింపతీ ఓటు బ్యాంకు రెండుగా చీలిపోతుంది. ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు జగన్, షర్మిల మధ్య నలిగిపోతుంటే.. తెలంగాణలో కేసీఆర్ వారసులుగా కేటీఆర్, కవితలో ఎవరిని నమ్మాలో తెలియక కేడర్ నిరాశలో ఉంది. ఈ చీలిక అంతిమంగా అధికార పక్షాలకు వరంగా మారుతోంది. నేతల మధ్య గొడవలు కేవలం పైస్థాయిలోనే ఉండవు, అవి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు చేరుతాయి. వారసత్వ పోరు ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల బలహీనతకే దారితీసింది. అన్నాచెల్లెళ్ల ఈ సవాళ్లు సద్దుమణగకపోతే.. రెండు రాష్ట్రాల్లోనూ బీఆర్ఎస్, వైసీపీలు తమ ఉనికిని కాపాడుకోవడం కష్టతరమే. కుటుంబాల్లోని చిచ్చు.. రాజకీయంగా ప్రత్యర్థులకు పెరటిలో పండగలా మారుతుందనడంలో సందేహం లేదు.

# బీజేపీని ముంచేస్తున్న సొంత నేతలు



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా ఎదగాలని కలలు కంటున్న భారతీయ జనతా పార్టీకి ఇప్పుడు బయటి ప్రత్యర్థుల కంటే లోపలి శత్రువులే ఎక్కువయ్యారు. కొత్త రక్తాన్ని ఎక్కించుకుని పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన సమయంలో.. కొందరు నేతలు చేరికలకు బ్రేక్ వేస్తున్నారు. కొత్త వాళ్లు వస్తే తమ ఉనికికి ఎక్కడ ముంపు ముంచుకొస్తుందోనని భయపడుతున్నారు. దీంతో నేతల మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి.రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టినప్పటి నుండి పార్టీని ఒకతాటిపైకి తెచ్చేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. ఆయన నిరంతరం జిల్లాల్లో పర్యటిస్తూ, కార్యకర్తలను కలుస్తూ పార్టీలో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో అధ్యక్షుడు పడుతున్న కష్టానికి ఇతర ముఖ్య నాయకుల నుండి ఆశించిన మద్దతు లభించడం లేదనే విమర్శలు బలంగా ఉన్నాయి. పార్టీని తమ సొంత సంస్థగా భావించి పని చేయాల్సిన అగ్ర నేతలు, కేవలం తమ వ్యక్తిగత అజెండాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనివల్ల సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పార్టీ అంతర్గత వర్గాలు చర్చించుకుంటున్నాయి.ఏ పార్టీలోనైనా పాత వారు, కొత్తగా వచ్చిన వారి మధ్య చిన్నపాటి ఘర్షణలు సహజం. కానీ తెలంగాణ బీజేపీలో ఈ అంతరం అంతకంతకూ పెరుగుతోంది. ఇతర పార్టీల నుండి వచ్చిన సీనియర్ నేతలకు, పార్టీని నమ్ముకున్న పాత కాపులకు మధ్య సయోధ్య కుదరడం లేదు. బయటకు అందరూ నవ్వుతూ కనిపిస్తున్నా, లోపల మాత్రం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, ఎదుటివారిని తక్కువ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కవరింగ్ రాజకీయాల వల్ల పార్టీ ఎదుగుదల కుంటుపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణలో రాజకీయ పరిస్థితులు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని భావించి, కాషాయ తీర్థం పుచ్చుకోవాలని భావిస్తున్న పెద్ద తలకాయలు ఇప్పుడు వెనకడుగు వేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పార్టీలో ఉన్న నేతలేనని తెలుస్తోంది. ఎవరైనా కొత్త నేతలు పార్టీలోకి వస్తామంటే, ప్రస్తుతం ఉన్న నాయకులు వారిని ప్రోత్సహించాల్సింది పోయి, "మాకే దిక్కు లేదు, మమ్మల్ని ఇక్కడ ఎవరూ గౌరవించడం లేదు, మీరు వచ్చి ఏం చేస్తారు?" అంటూ భయపెట్టి నిరుత్సాహపరుస్తున్నారట. ఈ పరిస్థితి వల్ల పార్టీలోకి రావాలనుకున్న వారు పెనం మీద నుంచి పొయ్యిలో పడటం ఎందుకని భావిస్తూ ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు.బీజేపీలో నెలకొన్న ఈ వింత పరిస్థితికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉదాహరణగా నిలుస్తున్నారు. ఆయన బీజేపీలో చేరడం ఖాయమని, కేవలం ముహూర్తం మాత్రమే బాకీ ఉందని పార్టీ నేతలే స్వయంగా ప్రచారం చేశారు. కానీ అనూహ్యంగా ఆయన కమలాన్ని కాదని గులాబీ గూటికి చేరుకున్నారు. ఆయన పార్టీ మారడానికి బీజేపీలోని అంతర్గత కుమ్ములాటలు, నాయకుల మధ్య ఉన్న విభేదాలే ప్రధాన కారణమని ఇప్పుడు పార్టీలో చర్చ మొదలైంది. ఒక సీనియర్ నేతను కూడా పార్టీలోకి ఆహ్వానించి, నిలబెట్టుకోలేని స్థితిలో తెలంగాణ బీజేపీ ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇతర రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని చేర్చుకుని, వారికి ఉన్నత పదవులు ఇచ్చి పార్టీని అధికారంలోకి తెస్తున్న హైకమాండ్ వ్యూహాలు తెలంగాణలో మాత్రం రివర్స్ అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో క్యాడర్ సిద్ధంగా ఉన్నా, నాయకుల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతోంది. ఇప్పటికైనా అగ్ర నాయకత్వం జోక్యం చేసుకుని ఈ అంతర్గత విబేధాలను పరిష్కరించకుంటే, అధికారంలోకి రావాలన్న కల కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

## రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి...

-మొదటిపేజీ తరువాయి

పర్యటిస్తూ పాలన, ప్రాజెక్టుల స్థితిగతులను పరిశీలించనుండగా, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పశ్చిమ ప్రాంతమైన జగిత్యాలలో జరిగే పార్టీ బహిరంగసభలో రాజకీయంగా కీలకమైన సందేశం ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఈ సమాంతర పర్యటనలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్నాయి.

**రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి...**

సీఎం, మాజీ సీఎం పర్యటనలు ఒకేరోజు ఉండడంతో ప్రజల దృష్టి పూర్తిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాపైనే ఉంది. ఇది రాజకీయంగా శక్తి ప్రదర్శనగా మారింది. ఒకవైపు అధికార పార్టీ తన పరిపాలనను సమర్థించుకుంటూ, గత ప్రభుత్వాన్ని విమర్శించేందుకు సిద్ధమవుతుండగా, ప్రతిపక్షంగా బీఆర్ఎస్ తన బలాన్ని చాటుకునేందుకు ప్రయత్నించే అవకాశముంది. ఇద్దరు నేతల పర్యటన భవిష్యత్ ఎన్నికలకు పునాదులు వేసుకునేందుకేనని స్పష్టమవుతోంది. జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నేత బీఆర్ఎస్‌లో చేరిక ఆ పార్టీకి మోరల్ బూస్ట్, కాంగ్రెస్‌కు పరీక్షగా మారనుంది.

**ఒక్కటవుతున్న ప్రత్యర్థులు**

తెలంగాణ మలి దశ ఉద్యమం కరీంనగర్ నుంచే ప్రారంభమైంది. కరీంనగర్ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన కేసీఆర్.. తనపై రెండుసార్లు పోటీ చేసిన జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకోవడానికి ఈనెల 20న సోమవారం జగిత్యాలకు వస్తున్నారు. ఇన్నాళ్లు మౌనంగా ఉన్న కేసీఆర్ ఈసారి తనదైన శైలిలో రాష్ట్రపరిస్థితులపై మాట్లాడే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో జగిత్యాలలో కేసీఆర్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా కాంగ్రెస్ సీనియర్ నేత అయిన జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకునే ప్రయత్నం రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశముంది. కాంగ్రెస్‌లో నాలుగు దశాబ్దాల పాటు పనిచేసిన నాయకులు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపడంతో పార్టీలో కొంత కలకలం రేపుతోంది. కేసీఆర్ జగిత్యాలలో చేసే ప్రసంగం, పార్టీ భవిష్యత్ వ్యూహాన్ని వెల్లడించే అవకాశముంది. ఆయన ప్రభుత్వం మీద చేసే విమర్శలు, కాంగ్రెస్ పాలనలో లోపాలను ఎత్తిచూపే ప్రయత్నం చేస్తారని అంచనా.

**ఆసక్తికరంగా సీఎం పర్యటన**

ఉమ్మడి జిల్లా పరిధిలోని మంథని నియోజకవర్గంలో ఉన్న మేడిగడ్డ బారేజ్ అంశం ఇప్పుడు కేవలం ఇంజినీరింగ్ సమస్య కాదు.. రాజకీయ ఆయుధంగా మారింది. మేడిగడ్డ బారేజ్ కుంగిన ఘటనను పరిశీలించడానికి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుపై విమర్శలు గుప్పించనున్నారు. మేడిగడ్డ బారేజ్, కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక భాగం కావడం 2023 ఎన్నికల్లో ప్రచారం సందర్భంగా అది కుంగిన విషయం బయటకు రావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిందని కాంగ్రెస్ ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందింది. కాటారం సభలో రేవంత్ రెడ్డి ప్రసంగం కీలకంగా మారనుంది. ఆయన బీఆర్ఎస్‌పై మాటల దాడి చేయడం, అవినీతి ఆరోపణలను పునరుద్ఘాటించడం, అభివృద్ధి వాగ్దానాలను ముందుకు తెచ్చే అవకాశముంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రజల ముందు తీసుకెళ్లి, బీఆర్ఎస్ పాలనలో జరిగిన లోపాలను ఎత్తిచూపే ప్రయత్నం చేస్తోంది.

## జేఎన్‌టీయూహెచ్ తనిఖీల్లో అవినీతి పర్వం

-మొదటిపేజీ తరువాయి

తలలు పట్టుకుంటున్నారు. ఇవ్వకుంటే కనీస నిబంధనలు పాటించడంలేదని, వసతులు లేవని జేఎన్?టీయూహెచ్?కు సిఫార్సు చేస్తారని, జేఎన్‌టీయూహెచ్ అనుబంధ గుర్తింపు రాకపోవచ్చని భయపెడుతున్నారు. దీంతో కళాశాల యజమానులు ఆయన అడిగినంత ఇచ్చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు జేన్?టీయూహెచ్? తమ పరిధిలోని కళాశాలల్లో మౌలిక వసతులను, కళాశాల స్థితిగతులను పరిశీలించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం కళాశాలలో అన్ని వసతులు ఉంటే జేఎన్?టీయూహెచ్చ్ అనుబంధ గుర్తింపు ఇస్తుంది. దీనికోసం ఇద్దరు లేదా ముగ్గురు ఆచార్యులతో నిజ నిర్ధారణ కమిటీ (ఎఫ్?ఎఫ్?సీ)లను ఏర్పాటు చేస్తారు. అయితే ఈ విద్యా సంవత్సరానికిగాను ఈ నెల 10 నుంచి వర్సిటీ పరిధిలోని కళాశాలల తనిఖీలు మొదలయ్యాయి. ఈ తనిఖీలు ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగనున్నాయి. గత సంవత్సరం వరకు కళాశాలను అనుసరించి కొందరు ఆచార్యులు రూ. లక్ష నుంచి రూ. 2 లక్షలు తీసుకునేవారనే ఆరోపణలు ఉన్నాయి.

**రూ. 4 లక్షల వరకు డిమాండ్**

కాగా ఈ ఏడాది జేఎన్?టీయూలో కీలక పదవిలో ఉన్న ఆచార్యుడు ఏకంగా రూ.4 లక్షలు డిమాండ్? చేస్తున్నట్లు తెలిసింది. అయితే విచిత్రంగా ఆయన బృందానికే కీలకమైన, పెద్ద ఇంజినీరింగ్? కాలేజీలను తనిఖీ చేసేందుకు అప్పగిస్తుండటం గమనార్హం. డీమ్డ్? వర్సిటీగా మారాలని యోచిస్తున్న కీసర వైపు ఉన్న ఓ కళాశాల నుంచి, నాగోలు సమీప ప్రాంతంలోని మరో కళాశాల నుంచి రూ. 4 లక్షల చొప్పున ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ బృందంలో తనిఖీలు నిర్వహించే సమయంలో ఆయనతో పాటు మరొకరు ఉంటారు. ఇతర బృందాల్లోని మరికొందరు ఇచ్చిన మేరకు తీసుకుంటున్నారని, కొందరు మాత్రం డిమాండ్?? చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. అలా అని అంతా ఒకేలా ఉంటారని అనుకుంటే పొరపాటే. ఇదే తరహాలో తనిఖీలు నిర్వహిస్తున్న వారిలో ముడుపులేమీ తీసుకుండా నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేస్తున్న పలువురు ఆచార్యులు కూడా ఉన్నారు.

**వారు అడిగినంత ఇవ్వాల్సిందే**

గతంలో కళాశాలలో తనిఖీలు నిర్వహించే బృందంలోని ఒక్కో సభ్యుడికి రూ. 50 వేల నుంచి రూ. లక్ష ఇచ్చేవాళ్లమని ఓ కళాశాల యజమాని పేర్కొన్నారు. ఈసారి చెరో వ్యక్తికి రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

"గతంలో బృందంలోని ఒక్కో సభ్యుడికి రూ.50 వేల నుంచి రూ.లక్ష ఇచ్చేవాళ్లం. ఈసారి చెరో వ్యక్తికి రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో వారడిగింది ఇచ్చాం. ఓ ఆచార్యుడు మాత్రం తిరస్కరించారు. ఇలా తిరస్కరించడం ఇదే తొలిసారి" – ఓ కళాశాల యజమాని

**300 మంది అధ్యాపకుల తొలగింపు**

తనిఖీలు పూర్తయిన కళాశాలల యాజమాన్యాలు మరోవైపు అధ్యాపకులను తొలగిస్తున్నాయి. ఇదే తరహాలో హైదరాబాద్? నగరంలోని ఓ ప్రముఖ గ్రూపు సంస్థ సుమారు 300 మంది అధ్యాపకులను తొలగించింది. దీనిపై కొందరు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్? ఆచార్య బాలకిష్టారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన ఈ సమస్యను జేఎన్?టీయూహెచ్? అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన తర్వాత అది వాస్తవమని తేలితే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మార్కెట్ లో మ్యాంగో హవా

**రంగారెడ్డి :** పండ్లకు రారాజు అయినా మామిడి సీజన్ వచ్చింది. మార్కెట్ లో మ్యాంగో హవా మొదలైంది. హైదరాబాద్ శివారు ప్రాంతమైన బాటసింగారంలోని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్కు మామిడి కాయల రాక క్రమంగా పెరుగుతూ ఉంది రాష్ట్రంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కావడంతో రైతులు, వర్తకులు, చిరు వ్యాపారులు, వినియోగదారులతో సందడి వాతావరణం నెలకొంది.ఈ ఏడాది ధరలు కొంత ఆశాజనకంగా ఉండటంతో క్రయ, విక్రయాలు ఊపందుకుంటున్నాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ లో మామిడి క్రయ విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. బాటసింగారం మార్కెట్ లో మామిడి కుప్పలతో నిండిపోయాయి. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక, తెలంగాణలోని అల్లాపూర్, గద్వాల్, రంగారెడ్డి నల్గొండ, వరంగల్, సూర్యాపేట్, మహబూబ్నగర్, తిమ్మాజీపేట్, కరీంనగర్, వికారాబాద్, అనంతపూర్, పరిగి, వనపర్తి, యాదగిరిగుట్ట, అంకిరావుపల్లి, చారకొండ తదితర ప్రాంతాల నుంచి మామిడి లోడ్లతో లారీలు, గూడ్స్ వాహనాలు, ఆటో ట్రాలీలు పండ్ల మార్కెట్ కు తరలివస్తున్నాయి. ఇప్పటివరకు సుమారు 2,48, 219 క్వింటాళ్లు దిగుమతులు ఎగుమతులు జరిగాయి. నాణ్యతనుబట్టి టన్నుకు సగటున రూ.30 వేల నుంచి రూ.40 వేల ధర పలు కుతోంది. మంచి రకాలకు క్వింటా 1 లక్ష పలుకుతుంది. మార్కెట్ కు వచ్చిన మామిడిని రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, హర్యానా తదితర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తున్నారు.బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కు ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బెనిషాన్, తోతా పూరి, హిమాయత్, నాతి, పెద్ద రసాలు, చిన్న రసాలు, సుందరి, మల్లిక, కేసరి, దాసేరి, అప్పుసా తదితర రకాల మామిడి పండ్లు దిగుమతి అవుతున్నట్లు అధికారులు తెలిపారు. వీటిల్లో అత్య ధిక ధర హిమాయత్ రకం కిలో రూ.200 ధర పలు కుతుండగా, అత్యల్పంగా నాటి రకం కిలో రూ.8-14 ధర పలుకుతోంది.

## సంపాదకీయం

# అదను చూసి దెబ్బకొట్టిన విపక్షాలు

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం సీట్ల పెంపు బిల్లు వీగిపోయింది. అయితే ఈ సూత్రం ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ మేధోమథనానికి దారితీసింది. బిల్లు చారిత్రాత్మకం.. దేశంలో ఉన్న మహిళల కు లభిస్తున్న గౌరవం.. ఇకపై వారు మరింత సాధికారత సాధించవచ్చు. చట్టసభల్లో మరింత సమున్నతంగా కొనసాగవచ్చు.. భారత మహిళలు మరింత అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నాం.. ఇదీ మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లోకి వచ్చే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ మహిళలను ఉద్దేశించి రాసిన లేఖ.ఈ బిల్లు చర్చకు వచ్చే ముందు పార్లమెంట్లో విస్తృత సమావేశం జరిగింది. అధికార పక్షం నుంచి మొదలు పెడితే ప్రతిపక్షం వరకు నాయకులు తమ తమ వాణి వినిపించారు.. దీంతో చట్టసభల్లో మహిళ బిల్లు నెగ్గుతుందని.. మహిళలకు రిజర్వేషన్ వర్తిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ చారిత్రాత్మకమైన బిల్లు వీగిపోయింది. విపక్షాల ఐక్యత ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం తలవంచింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. విపక్షాల ఐక్యత ముందు తలవంచక తప్పలేదుఈ బిల్లు ఆమోదానికి మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి. ఆ మెజారిటీని కూడగట్టడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైంది. దశాబ్దాలపాటు నెరవేరని కలగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు సహకారం కాలేదు.. శుక్రవారం పార్లమెంట్లో ఉత్కంఠ భరితమైన వాతావరణం మధ్య.. ఈ బిల్లుపై ఓటింగ్ నిర్వహించారు. సభకు మొత్తం 528 మంది హాజరయ్యారు. అనుకూలంగా 298 మంది మాత్రమే ఓటు వేశారు. మిగతా 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి నోచుకోవాలంటే కనీసం 352 మంది సభ్యులు ఆమోదం తెలపాలి. మ్యాజిక్ ఫిగర్ పొందడానికి 54 ఓట్లు అవసరం. అయితే వారంతా వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో బిల్లును తిరస్కరించామని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సభను మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.మొదటినుంచి కూడా డీలిమిటేషన్ చేపట్టాలని నిబంధన పై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ అమలుకు ముందు దీనిని చేపట్టాలనే ప్రభుత్వ నిబంధన పై మండిపడుతున్నాయి.. "ఇప్పుడు మీరెందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదు? భవిష్యత్ కాలంలో నిర్వహించే డీలిమిటేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇది మహిళలకు గర్వభంగాన్ని కలిగించే అంశమని" విపక్షాలు కేంద్రంపై మండిపడుతున్నాయి. అంతేకాదు కీలకమైన ఓటింగ్ సమయంలో విపక్షాలు మొత్తం ఏకతాటిపైకి వచ్చాయి. అంతేకాదు, మిత్రపక్షాలను కూడా కేంద్రం ఒప్పించలేకపోవడం నరేంద్ర మోడీ వైఫల్యానికి నిదర్శనం అని విశ్లేషకులు అంటున్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన తర్వాత.. కేంద్రం వెంటనే అప్రమత్తమైంది. మహిళా రిజర్వేషన్లతో సంబంధం ఉన్న డీ లిమిటేషన్ బిల్లు 2026, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్టాల సవరణ బిల్లులు మొత్తం వెనక్కి తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి ప్రకటించడం విశేషం. వాస్తవానికి బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం ఒకరకంగా బలహీనతను నిరూపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.విపక్షాలు ఎన్నడూ లేనంతగా ఐక్యతను ప్రదర్శిస్తున్నాయి. దీనిని పసిగట్టడంలో అధికార పక్షం విఫలమైంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు అమలవుతాయా.. ఇంకా కొంతకాలం ఇలానే ఉంటుందా.. అనే సందిగ్ధం కొనసాగుతూనే ఉంది.కాకపోతే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు నోచుకోకపోవడంతో.. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా మహిళల ప్రభావం ఎన్నికల మీద పడుతుందని తెలుస్తోంది. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లును ఇప్పటితోనే కేంద్రం నిలిపి వేస్తుందా.. ఎన్నికలకు ముందు కొత్త సొంతం ముందుకు వస్తుందా.. విపక్షాల ఒత్తిడికి తలవంచుతుందా.. డీలిమిటేషన్ నిబంధన తొలగించి.. తాజాగా కొత్త బిల్లు ప్రవేశపెడుతుందా.. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం లభించాల్సి ఉంది.జనాభా ప్రాతిపదికన మాత్రమే పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం దారుణంగా పడిపోతుందన్న ఆందోళనలతో కేంద్రం ప్రతిపాదించిన ఈ ప్రోరాటా పద్ధతి ఏ మేరకు సమన్యాయం చేకూరుస్తుందనే దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. అమిత్ షా ప్రతిపాదించిన ఫార్ములాలోని ప్రధానాంశం ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలను కచ్చితంగా 50 శాతం మేర పెంచడం. దీనివల్ల రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న ప్రాతినిధ్య నిష్పత్తి ఏమాత్రం మారదు. ఉదాహరణకు, లోక్‌సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంది. అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లు 50 శాతం పెరిగినప్పుడు, మొత్తం సీట్ల సంఖ్య పెరిగినా దక్షిణాది రాష్ట్రాల వాటా అదే 24 శాతంగా కొనసాగుతుంది. తద్వారా జనాభా నియంత్రణ పాటించినందుకు ఏ రాష్ట్రమూ తన రాజకీయ బలాన్ని కోల్పోదని కేంద్రం భరోసా ఇస్తోంది.ఈ ప్రోరాటా పద్ధతి ఒక మధ్యేమార్గం . కేవలం 2021/2026 జనాభా లెక్కల ఆధారంగా సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరిగి, దక్షిణాది ప్రాబల్యం 18–20 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. కానీ, ఈ 50 శాతం పెంపుదల సూత్రం వల్ల ఉత్తరప్రదేశ్ లేదా బీహార్ వంటి రాష్ట్రాలకు అదనపు ప్రయోజనం కలగదు, అలాగే కేరళ లేదా తమిళనాడు వంటి రాష్ట్రాలకు నష్టం వాటిల్లదు. అంటే, పార్లమెంటులో ఒక బిల్లును ఆమోదించుకోవడానికి అవసరమైన ఓట్ల శాతంలో దక్షిణాది రాష్ట్రాల బలం యధాతథంగా ఉంటుంది.అయితే, ఇక్కడ ఒక చిన్న మెలిక ఉందని కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. శాతం పరంగా వాటా మారకపోయినా, సంఖ్యాపరంగా ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లు ఎక్కువగా ఉంటాయి. . 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన ఆధారంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కానుంది.ముందున్న రోజుల్లో డీలిమిటేషన్ అనేది కేవలం సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాకుండా, ఫెడరల్ స్ఫూర్తికి సంబంధించిన అంశంగా మారనుంది. జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సమాన ప్రాతినిధ్యం ఎలా కల్పిస్తారనేది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు. ఈ ప్రక్రియపై రాజకీయ ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ భవిష్యత్తు మరియు రాష్ట్రాల హక్కుల మధ్య సమతుల్యతను కాపాడటమే ఈ పునర్విభజన అసలు లక్ష్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారుఅయితే, ఈ ప్రక్రియను రాజ్యాంగబద్ధంగా ఎలా అమలు చేస్తారు? ఆర్టికల్ 82ను ఎలా సవరిస్తారు? అనే సాంకేతిక అంశాలపై ప్రభుత్వం ఇచ్చే వివరణపైనే ఈ ఫార్ములా విజయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం, ప్రోరాటా పద్ధతి దక్షిణాది ప్రయోజనాలకు ఒక రక్షణ కవచంగా కనిపిస్తోంది.

# ఆ రెండు జాతీయ పార్టీల తండ్లాట



ఇప్పుడు బీజేపీ నేతల చేతుల్లో రామబాణం లేనే లేదు. ఆ పార్టీ నేతలు శకుని పాచికలు పట్టుకొని చాలాకాలమే అయ్యింది. నిజానికి కమలం పార్టీ ఆవిర్భావం నుంచి విస్తరణ వరకు వాజపేయి, అద్వానీ సుదీర్ఘకాలం భిన్నాభిప్రాయాలతో జుగల్బందీ నేస్తం కొనసాగించినా, రాజకీయ వ్యవస్థను బుద్ధిమాంద్యంగా మార్చే ప్రయత్నం చేయలేదు. కానీ దురదృష్టవశాత్తు 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత బీజేపీ పని విధానానికి కార్పొరేట్ క్రూరత్వం కూడా జతకలిసి వ్యవస్థలను అవాస్తవాల అగాధంలో పడేయడం మొదలైంది ఆనాటి ఢిల్లీ పెద్దల చెవుల్లో చాడీల స్తోత్రం నింపి, కేశూభాయ్ పటేల్ పీఠాన్ని లాకున్న తర్వాత మోదీ మరింత అందంగా అబద్ధాలను ఆవిష్కరించే నైపుణ్యం సంపాదించారు. వాజపేయితో అద్వానీలా కాకుండా తందాన పాటలో ఏకీరాగం కలిగిన అమిత్ షా కూడా కలువడంతో బీజేపీ పనితీరులోనే కాదు..రాజకీయ రంగంలోనూ అనారోగ్యకర ధోరణులు వ్యవస్థీకృతం అయ్యాయి. ఫలితంగా ప్రచారం, ప్రదక్షిణలు మాత్రమే కొలమానంగా మారి రాజకీయాల్లో వాట్సప్ వీరులు, పైజమాదారులు, సూటు, బూటు, సోషల్ మీడియా సమరయోధులు మాత్రమే శరవేగంగా ఎదగగలిగే రోగ రాజకీయ సమూహం భారత్‌లో భారీగా పెరిగిపోయింది. సరిగ్గా ఇలాంటి కొంగొత్త కోటరీతరం నుంచే తళుక్కుమన్న తేజస్వీ సూర్యకు కూడా తెలంగాణ చరిత్ర తెలిసే అవకాశం లేనేలేదు.

వాట్సప్ వర్సిటీ విద్వేష విజ్ఞానంలో వికసించిన సూర్యకు, కేసీఆర్ నాయకత్వంలో మానవ సమూహమొక్కటి ఏకీకృతంగా జరిపిన సామాజిక సమరం గురించి అర్థం చేసుకునే మానసిక పరిణతి ఉంటుందని ఎవరమూ అనుకోలేం. సహజంగానే ఫార్వార్డ్ పరిజ్ఞానంలో నైపుణ్యం కలిగిన తేజస్వీ లాంటి నాయకులు బీజేపీ మనసెరిగి, మోదీ మెప్పు మరిగి మాత్రమే నోరు విప్పుతారనేది పార్లమెంట్‌లో తాజాగా మరోసారి బట్టబయలైంది. వాస్తవానికి మనం ఏమరుపాటుగా ఉన్న ప్రతి దశలో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఎంతలా ద్వేషిస్తున్నాయో వెళ్లగక్కుతూ మన కండ్లు తెరిపించేలా ప్రవర్తిస్తూనే ఉన్నారు. చర్చ ఏదైనా తెలంగాణపై ఏడుపే ఢిల్లీ పార్టీలకు అలవాటు. సందర్భం వచ్చినప్పుడల్లా తెలంగాణకు చెడు చేయడానికే ఆ రెండు జాతీయ పార్టీల తండ్లాట.

కమలం నోట్లో, కాంగ్రెస్ గూటిలో విద్వేషమే తప్ప తెలంగాణపై విశ్వాసం మచ్చుకైనా కనిపించదు. ఆ ధోరణి వల్లే మోదీ మొదలు తేజస్వీ సూర్య వరకు పార్లమెంట్ సాక్షిగా విషం వెళ్లగక్కుతూనే ఉన్నారు. తలాతోక లేని తల్లీబిడ్డల హత్య సామెతతో తెలంగాణను పలుమార్లు అవమానించిన ప్రధాని, రాష్ట్రంపై పగ సాధించే ప్రయత్నాన్ని ఇప్పటికీ ఆపనేలేదు. పదేండ్లపాటు కేసీఆర్ ప్రభుత్వానికి సహాయనిరాకరణ చేయడమే కాదు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, దక్కాల్సిన హక్కులను కూడా దూరం చేశారు.

ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలను గుంజుకోవడంతోపాటు తెలంగాణకు న్యాయంగా తిరిగి ఇవ్వాల్సిన జీఎస్టీ నిధులనూ వేలాది కోట్లు ఎగ్గొట్టారు. పోలవరాన్ని ప్రేమించిన ప్రధాని..పాలమూరు ఎత్తిపోతలను తొక్కేసే ఎత్తులేశారు. ఏవిధంగా తోడ్పాటును ఇవ్వకపోగా ఎప్పుడూ లేనివిధంగా కార్పొరేషన్‌ల ద్వారా సేకరించే రుణాలను కూడా ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి చేర్చి పరుగందుకునే ప్రయత్నం చేస్తున్న తెలంగాణ కాళ్లల్లో కట్టెలు పెట్టింది కేంద్రంలోని కాషాయ సర్కార్. పైగా ఉరుమురుమి మంగళం మీద పడ్డట్టు పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, ఆర్‌బీఐ అడ్డగోలు నిబంధనల మార్పులు తొలి అడుగులోనే తెలంగాణకు గండాలెన్నో తెచ్చిపెట్టాయి. ఫెడరలిజంపై ఫ్యాక్షనిజం ప్రయోగించినట్లుగా కేసీఆర్ సర్కార్‌పై మోదీ ప్రభుత్వం అడుగడుగునా పగనే ప్రసరించింది. ఇలా ప్రధానే పగదారిలా ప్రవర్తించినప్పుడు వారి ట్విటర్ టీమ్‌కు మాత్రం తెలంగాణపై ప్రేమ ఎక్కడి నుంచి వస్తుంది?

అందుకే మహిళా బిల్లు, డీలిమిటేషన్ లాంటి భిన్నాభిప్రాయాలు కలిగిన కీలకమైన బిల్లులపై అర్థవంతమైన చర్చ జరగాల్సిన సందర్భంలో అసందర్భోచితంగా తెలంగాణ ప్రస్తావన తెచ్చి అలవాటైన పాకిస్థాన్ పేరును అలవోకగా తెలంగాణకు తేజస్వీ తగిలించగలిగాడు. దేశ విభజనను, తెలంగాణ ఆవిర్భావాన్ని మెదడున్న ఎవరైనా ఒక గాటనకట్టి చూడగలరా? దేశ విభజన సందర్భంగా జరిగిన దుస్సంఘటనలను, తెలంగాణ పోరాటంలో ధారపోసిన వేలాదిమంది వీరుల త్యాగాలను మానవీయత గల ఏ నాయకుడైనా ఒకే రకంగా వర్ణించగలడా? సుదీర్ఘకాలంగా కాంగ్రెస్, బీజేపీ కుటిల కొట్లాటలు, గురివిందగింజ ప్రగల్భాలు, నిందానాటకాలు చూసి చూసి దేశం విసిగిపోయింది.

ఆ రెండు బిల్లులపై పార్లమెంటులో చర్చ సందర్భంగా హఠాత్తుగా తెలంగాణను దారుణమైన వ్యాఖ్యలతో బాధించడం ఎంత దారుణమో మన రాష్ట్ర బీజేపీ నేతలకు తలకెక్కదు. దేశ విభజన వివాదం సరే, 2002లో గుజరాత్‌లో పారిన నెత్తురుకు నాటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ బాధ్యత వహించగలరా? ఇలా జాతీయ పార్టీల వైఫల్యాలు, నేరాలకు న్యాయం కోసం చరిత్ర నెత్తిన నినాదమై మొలకెత్తిన తెలంగాణకు అసలు పోలికున్నదా?

తరాల పాటు తలవంచలేక తెలంగాణ ఎంత నెత్తురు, చెమట ధారపోసిందో కట్టుకథలను పట్టుకొని ఊరేగే కమలం పార్టీకి ఎలా అర్థమవుతుంది? తల్లడిల్లుతున్న తెలంగాణను తీరానికి చేర్చడం కోసం కేసీఆర్ దశాబ్దాల పాటు నిప్పుల గర్భాన్ని మోసిన మాతృమూర్తిలా ఎన్ని పోరు నదులను భుజాలపై మోసారో..మతం, మృతదేహాల భుజాలపై నిలబడే బీజేపీ నాయకులెలా చూడగలరు? ఇక తేజస్వీ లాంటి రీల్స్ రాయుళ్లకు, ఇన్ స్టాగ్రామ్ గోబెల్స్‌లకు త్యాగాల తెలంగాణ తలకిందులుగా తపస్సు చేసినా అర్థం కానేకాదు. ఆ మరుగుజ్జు మనస్తత్వం కలిగిన బీజేపీ, కాంగ్రెస్ నేతలే త్యాగాల తెలంగాణపై నోరు పారేసుకుంటున్నారు. పార్లమెంట్ సాక్షిగా తేజస్వీ విషం కక్కుతుంటే, కండ్లు మూసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు, తెలంగాణ కన్నెర్ర చేయడంతో మేల్కొని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఒక్కసారి తప్పుచేస్తే ఎంత అవమానం భరించాల్సి వస్తుందో, ఆత్మ గౌరవమెలా ఎగతాళికి గురవుతున్నదో, అభివృద్ధి ఎండమావిగా ఎలా ఎదురొస్తుందో తెలంగాణ సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి.

1940లో తమిళనాడు ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా మహాత్మాగాంధీని సైతం ఎదిరిస్తూ 'ఓపిక పట్టాం.. చాలా ఓపిక పట్టాం..మౌనం వహించాం.. కానీ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం మహాత్మునికీ ఎదురు నిలిచి పోరాడక తప్పదు' అంటూ పెరియార్ కుండబద్దలు కొట్టినట్లు వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం మీద, సంస్కృతి మీద పదేపదే దాడికి దిగుతున్న బీజేపీ, కాంగ్రెస్‌పై ఏకోన్ముఖంగా తిరగబడక తప్పదు. పునాదిని మార్చాలంటే ముందు దానిపై నిర్మించిన అబద్ధపు భవంతిని కూల్చాలని అంబేద్కర్ అన్నట్టు అసత్యాల, అసమర్థ, అన్యాయాల వేదికలైన కమలం, కాంగ్రెస్‌లను సమూలంగా కూల్చక తప్పదు. అందుకే అనుభవశీలి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి గులాబీ జెండా పట్టుకోబోతున్నారు. నాగళ్లు కండ్లు తెరిచినట్లు, బీళ్లు ఒళ్లు విరిచినట్లు మళ్లొకసారి అందరం చారిత్రక జగిత్యాల సాక్షిగా తెలంగాణ ఆత్మగౌరవ పోరుకు కదులుదాం. తెలంగాణ అప్పుడప్పుడు ఓడిపోవచ్చు...కానీ అక్కడే ఆగిపోదు.

# ముక్తిదాయకం సింహాచలేశుని చందనోత్సవం



విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్న ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం సింహాచలం... దీనిని షిమాద్రి ఆలయం అని కూడా పిలుస్తారు. సింహాచలం... సింహం కొండ అని అర్థం. ఇది పద్దెనిమిది "నరసింహ క్షేత్రాలలో" ఒకటి. చందన రూపుడు, సింహాచలేశుడు దేశం లోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. విశాఖపట్నానికి 11 కిలోమీటర్ల దూరంలో తూర్పు కనుమలలో, సముద్ర మట్టానికి 244 మీటర్ల ఎత్తున వున్న 'సింహగిరి' అనే పర్వతం మీద కొలువై వున్న సింహాచలం తెలుగు రాష్ట్రాల్లోనే సుప్రసిద్ధ నారసింహ క్షేత్రం. ఈ క్షేత్రంలో భక్తులందరూ 'సింహాద్రి అప్పన్న'గా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్నాడు. సింహాచలం క్షేత్రంలో రెండు విష్ణు అవతారాలు కలసిన మూర్తిని పూజిస్తారు. రెండు అవతారాలు ఒకదాని కొకటి సంబంధించి ఉన్నాయిని అర్థం.ఒకటి భూదేవి భర్తయైన వరహావతారం. రెండవది లక్ష్మీదేవి భర్తయైన నరసింహావతారం. వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. హిరణ్య కశిపుని వధానంతరం భక్తశ్రేష్టుడైన ప్రహ్లాదునిచేత ప్రతిష్టితమైనదిగా చెప్పుకుంటారు. చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే యాదవ రాజు గగన యానం చేస్తూ విమానం మీద వెళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావంవల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. ఆరాజుకు భూమిలో కప్పబడి ఉన్న నరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగే టట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి వచించి నట్లు కథనం. మూలవిరాట్టు లింగము ఆకారంలో కనిపిస్తుంది. అసలు విగ్రహానికి మంచి గంధం పూత పూయటం వలన ఆ విధంగా కనిపిస్తుంది. విగ్రహం వేడిగా వుంటుందని, ఆ వేడిని ఉపశమింప జేయడానికి నిరంతరం చందనం లేపనంగా పూస్తూ వుంటారని చెబుతారు. దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారములో కప్ప స్తంభం ఉంది.ఈ స్తంభం సంతాన గోపాల యంత్రం ప్రతిష్టితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైనది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్ప స్తంభమును కౌగిలించుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం/పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది. సింహాచల క్షేత్రానికి సంబంధించి చందనోత్సవం చాలా ముఖ్యమైన ఆధ్యాత్మిక ఉత్సవం. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ రోజున ఈ గంధం పూతను తొలగించి, స్వామి నిజరూపాన్ని దర్శించే అవకాశం కలిపిస్తారు. కేవలం 12 గంటల సమయం మాత్రమే స్వామివారి నిజస్వరూపాన్ని చూసే అవకాశాన్ని భక్తులకు కలిగిస్తారు. దీనిని చందనోత్సవం లేదా చందనయాత్ర అని పిలుస్తారు. నిజరూపంలో స్వామివారు వరాహ ముఖం, మానవాకారం, సింహపు తోక కలిగి ఉంటారు. మళ్లీ వెంటనే చందనపు పూతవేసి నిజరూపాన్ని మరుగు పరుస్తారు. చందనోత్సవానికి కొద్ది రోజుల ముందే ఈ ఉత్సవాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ దేవాలయంలోని పూజారులు స్వామివారికి కొత్త చందనపు లేపనం కోసం గంధపు చెక్కలను అరగదీయడం ప్రారంభిస్తారు. ఇలా అరగదీసిన చందనాన్నే 12 గంటల నిజరూప దర్శనం ముగిసిన తర్వాత స్వామివారికి లేపనంగా పూస్తారు. చందనోత్సవం రోజున స్వామివారి నిజరూప దర్శనం చేసేందుకు వేలాదిమంది భక్తులు ఆలయానికి వస్తారు. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసాదంగా భక్తులకు అందజేస్తారు. ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది.

## ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి..




**మేడ్చల్,ఏప్రిల్19(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. .డబిల్పూర్ ఇస్కాన్ టెంపుల్ సమీపంలోని చెరువులో ఈత కొట్టడానికి వెళ్లిన ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందారని స్థానికులు తెలిపారు.మృతుల్లో ఒకరు ఉమన్(14),నాగార్జున హైస్కూల్,మునీరాబాద్‌లో 9వ తరగతి చదువుతున్నాడు.మరో బాలుడు ఎస్.కే.ఇర్ఫాన్ (12) ,జెడ్పీహెచ్ఎస్ స్కూల్, డబిల్‌పూర్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో ఈతకి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. స్థానికులు గమనించి వెంటనే బయటకు తీసి ఆసుపత్రికి తరలించినప్పటికీ,అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు,బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన రామన్న రాఘవేందర్ గౌడ్



**మేడ్చల్,ఏప్రిల్19(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్ కిష్టాపూర్ డివిజన్ కిష్టాపూర్ గ్రామంలోని అర్చన కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆదివారం రూ.51వేలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రాఘవేందర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ...ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.మేడ్చల్ సర్కిల్ పరిధిలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను సొంత నిధులతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చన కాలనీ సేవా సమితి అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ఉపాధ్యక్షులు బుచ్చి రాములు,కాలనీవాసులు హనుమంత్ రెడ్డి, మల్లారెడ్డి, మెట్టు రాజు,కమలాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వైద్య పరీక్షలు..



**కామారెడ్డి ఏప్రిల్19(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణానికి సంబంధించిన జర్నలిస్టులకు ఆదివారం శ్రీలక్ష్మీహస్పటల్ యజమాన్యం ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు.అనంతరం వారికి మందులు సరఫరా చేశారు. ఆసుపత్రి ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమం నిర్వహించినట్లు హాస్పిటల్ యజమాన్యం తెలిపారు.ఉచిత డయాబెటిక్ క్యాంప్ లో కామారెడ్డికి చెందిన సీనియర్ జర్నలిస్టులు గర్దాస్ శేఖర్,వెలుతురు దినపత్రిక జిల్లా స్టాపర్ నక్క మల్లేశం,సూర్యరేఖ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నక్క సిద్ధ రాములు,సూర్యజిల్లా ప్రతినిధి మోదంశంకర్ పటేల్,విజన్ ఆంధ్రజిల్లా ప్రతినిధి కుప్రియాల సాయిలు,లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి తోపాటు ఐజయు జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ తో పాటు వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఉచిత డయాబెటిక్ క్యాంపులో పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు.అనంతరం జర్నలిస్టులకు భోజన సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలోఆస్పత్రి డాక్టర్ శ్రవణ్ కుమార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నయ్య పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా కమిటీలో స్థానం పొందిన కాంగ్రెస్ నాయకులకు సన్మానించిన

కల్లూరు మండలం నాయకులు సన్మానం



**ఖమ్మం,ఏప్రిల్19(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా కమిటీలో స్థానం పొందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక సభ్యురాలు ఇజ్జగాని శ్రీలత,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సిరో ఉద్దీన్,లను కాంగ్రెస్ సీనియర్ మండల నాయకులు,మత్తి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బూరి కొండయ్య,యార్మల నర్సిరెడ్డి,భూక్య రవీంద్రబాబు(సర్పంచ్), యరకరెడ్డి బసివిరెడ్డి,వణుకూరి నర్సింహారెడ్డి,యలమరెడ్డి వెంకటరామిరెడ్డి, శీలం నారాయణరెడ్డి,బొడ్డు అప్పయ్య,షేక్,వేముల కృష్ణ,షేక్ జానీ,అవులూరి శ్రీనివాస రెడ్డి,జక్కు కృష్ణయ్య,అంజమ్మ,శ్రీను కార్యకర్తలు పలుగొన్నారు

## తాగు నీటి కోసం తపిస్తున్న గిరిజన తండావాసులు..



**కొల్చారం,ఏప్రిల్19(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం పరిధిలోని కూడి చెరువు గిరిజన తాండవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతోంది. గుక్కెడు నీటి కోసం తండా వాసులు ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో తండా చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు.మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నారని,ఆ నీరు సరిపోక వ్యవసాయ బోరు బావులపై ఆధారపడాల్సి వస్తోందని తాండ ప్రజలు వాపోయారు.గ్రామపంచాయతీ వద్ద రూ.16 లక్షల నిధులు ఉన్నప్పటికీ తండాకు ఒక బోరు వేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా సర్పంచ్ మోహన్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.గత 15 ఏళ్లుగా తండాలో ఒక్క బోరు కూడా" వేయలేదని వాపోయారు.గ్రామ సభలో వార్డ్ మెంబర్లు తండాకు బోరు వేయాలనీ తీర్మానం చేసినప్పటికీ,"ఒక్క తండాకు వేస్తే మరెక్కడైనా డిమాండ్ వస్తుంది"అనే కారణంతో సర్పంచ్ నిరాకరించినట్లు తెలిపారు. మెంబర్ల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని గ్రామపంచాయతీ సెక్రటరీని తండా వాసులు కోరారు. తాగునీరు, విద్యుత్ దీపాలు,ప్రాథమిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు.

## గొరిగే మల్లేష్ కి శుభాకాంక్షలు తెలిపినఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)



**ఉప్పల్,ఏప్రిల్19(సూర్యరేఖ)** ఉప్పల్ వెలుగుగుట్ట శ్రీదుర్గ మల్లికార్జునస్వామి దేవాలయ నూతన కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన గొరిగే మల్లేష్ నివాసానికి ఉప్పల్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్వీట్లు పెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. బీరప్పగడ్డ ప్రాంతానికి చెందిన వ్యక్తి గొప్ప బాధ్యతను చేపట్టడం మా అందరికీ గర్వకారణమని అన్నారు.ఆయన నాయకత్వంలో దేవాలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు ఉత్తమ సేవలు అందించబడతాయని ఆకాంక్షించారు.గొరిగే మల్లేష్ ఈ పదవిలో ఉన్నత స్థాయిలో సేవలందిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దశరథ్, మల్లేష్, పవన్, రాజశేఖర్ ,మొహ్సిన్,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో రెడ్ క్రాస్ సేవలు నిలిచే ప్రమాదం..

ఆరోగ్యశ్రీ నిధుల కొరతతో తలసేమియా బాధితులకు చికిత్స సంక్షోభం..

తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్

**మంచిర్యాల,ఏప్రిల్19(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు అవుతున్న ఆరోగ్యశ్రీ పథకం కింద మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవలు నిధుల కొరతతో సంక్షోభంలో పడుతున్నా యని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి ఆరోగ్యశ్రీ నిధులు విడుదల కాకపోవడంతో ఆసుపత్రి నిర్వహణ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆసుపత్రి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఈ రోగులకు చికిత్స అందించబడుతున్నప్పటికీ,నిధుల లేమితో ఆ సంస్థపై భారీ ఆర్థిక భారం పడుతుందని,దీంతో సేవలను కొనసాగించడం కష్టతరంగా మారిందని తెలిపారు.ప్రస్తుతం రోగులకు అవసరమైన రక్తాన్ని ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా అందిస్తున్నప్పటికీ,నిధుల కొరత ప్రభావం బ్లడ్ బ్యాంక్ నిర్వహణపైనా పడుతోందని అన్నారు.ఈ పరిస్థితులు కొనసాగితే తలసేమియా బాధితులకు అవసరమైన నిరంతర వైద్యం అందక ప్రమాదం ఏర్పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఆరోగ్యశ్రీ రాష్ట్ర సీఈఓ తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్ నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తలసేమియా,సికిల్ సెల్ బాధితులు వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువుల పంపిణీ..



**మందమర్రి,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** ఏరియాలోని కాసిపేట1వ గని సర్వే డిపార్ట్‌మెంట్‌కు చెందిన 'చేయూత' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మందమర్రి యాపల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.లక్ష్మి,లింగమ్మలకు చెందిన ఈ కుటుంబం జీవనోపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నేపథ్యంలో, వారి పరిస్థితిని గుర్తించిన సంస్థ సభ్యులు ముందుకు వచ్చి ఒక నెల రోజులకు సరిపడా బియ్యం,పప్పులు, నిత్యావసర సరుకులను ఆదివారం అందించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు,వ్యవస్థాపకుడు ఆడేపు రవీందర్ మాట్లాడుతూ...కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు తోడుగా నిలవడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు.ఇప్పటికే ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా అనేక నిరుపేద కుటుంబాలకు సహాయం అందించామని చెప్పారు.ఈ సందర్భంగా సంస్థ కార్యకలాపాలకు సహకరిస్తున్న సభ్యులు, అధికారులు, యూనియన్ నాయకులు,కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు ప్రభాకర్,మహబూబ్ ఖాన్, భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నాయకుడు తిప్పారపు శంకర్, సంస్థ కార్యదర్శి అంకం రాజమల్లు,ప్రచార కార్యదర్శి విజయ్,సభ్యులు సందీప్,కె.రవి,పోశం, కుమారస్వామి,మోహన్, ఆనంద్ ,ప్రవీణ్, గణేష్, భూక్యా ప్రవీణ్,ఆంజనేయులు,షకీల్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాల ప్రారంభం..




**మంచిర్యాల,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కీ.శే. కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాల కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు.స్థానిక శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖప్రేమ్ సాగర్ రావు పాల్గొని చలివేంద్రాలను ప్రారంభించారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తా,మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలివాడ,ఓవర్ బ్రిడ్జి,ఫ్లడ్ కాలనీ,సీసీసీ కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ప్రాంతాల్లో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ముఖ్యఉద్దేశ్యమని జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖప్రేమ్ సాగర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మహిళా నాయకురాళు ,,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

# శంకర్‌పల్లిలో బగారా బువ్వ-కోడి కూర హోటల్ ను ప్రారంభించిన




**ప్రభుత్వ చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,భీమ్ భరత్**

**శంకర్‌పల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బిడిఎల్ క్రాస్ రోడ్డులో ఆదివారం బగారా బువ్వ-కోడి కూర హోటల్ ను శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భీమ్ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శాటిలైట్ టౌన్ లకు మౌలిక సదుపాయాల కల్పనతో శంకర్‌పల్లి లాంటి పట్టణాలు నగరాలతో పోటీ పడుతున్నాయి.హోటల్ కు వచ్చే కస్టమర్లకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.హోటల్ యజమానులు వంశీనాథ్ రెడ్డి, ముఖేశ్వర్ రెడ్డి,వినీత్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,లను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.హోటల్ యాజమాన్యం ముఖ్యఅతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మన్నగారి వెంకటరెడ్డి,మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్,ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్,మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి,కౌన్సిలర్లు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

# గర్భిణీలు,వృద్ధులు ఎండలకు అతి జాగ్రత్త వహించాలి..

**వైద్యులు డాక్టర్ నవ్యకాంత్.**

**మండే ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**ఖమ్మం,ఏప్రిల్19(సూర్యరేఖ)**సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడని ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్రతలు చాలా తీవ్రంగా ఉండబోతున్నాయని కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కల్లూరు ప్రభుత్వ వైద్యులు నవ్యకాంత్ ప్రజలను సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎండలో ప్రయాణాలు శారీరక శ్రమ కలిగించే పనులు మానుకోవాలని తెలిపారు.అత్యవసరమైతేనే బయటికి రావాలని, ఉదయం 11గంటల నుండి సాయంత్రం ఐదు గంటల మధ్యలో బయటకు రాకుండా ఉండటం చాలా మంచిది.ఎండలో బయటకు తిరిగేవారు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ముఖానికి రుమాలు ధరించాలి.నూలు వస్త్రాలను ధరించడం ప్రయాణాల్లో కానీ ఇంట్లో ఉన్నప్పుడు కానీ తరచుగా మంచినీరు నిమ్మరసం లేదా మజ్జిగ రసాన్ని కొద్దికొద్దిగా తాగుతూ ఉండాలి,నూనె పదార్థాలను మరియు ఆహార పదార్థాలను మాంసాహారాన్ని తినడం వీలైనంతవరకు మానుకోవాలని తెలిపారు.తేలికగా జీర్ణమయ్యే కూరగాయలు,పండ్లు,పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు,మజ్జిగ రసం వంటివి ఎక్కువ తీసుకోవాలని సూచించారు. వేసవిలో మద్యపానం, ధూమ పానంకు దూరంగా ఉండాలని, ఇంటిలో ఫ్యాన్లు,కూలర్లు మరియు ఏసీలు వంటివి వినియోగించాలని తెలిపారు.ఇంటిలో ఎల్లప్పుడూ తలుపులు కిటికీలు తెరిచి గాలివీచే విధంగా చూసుకోవాలన్నారు.చిన్న పిల్లలు,గర్భిణీలు వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని వివరించారు.వడదెబ్బ తగిలిన వారిలో శరీర ఉష్ణోగ్రత పెరగటం చెమటలు పట్టడం తలనొప్పి వికారం వాంతులు



,గుండె దడ ఆయాసం మతిభ్రమించడం స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయి.వడదెబ్బ తగిలిన వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువచ్చి వస్త్రాలను,వదులు చేసి తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి, ఓఆర్ఎస్ ద్రావణం లేదా ఉప్పు చక్కెర కలిపిన నీటిని తాగించి వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు.బస్టాండ్ లో ప్రభుత్వ కార్యాలయాలు,ఉపాధి పనులు గ్రామపంచాయతీలు,ఆరోగ్య ఉపకేంద్రాలు వంటి చోట్ల ప్రజల అవసరం కొరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచడం జరిగిందని వైద్యులు నవ్య కాంత్ పేర్కొన్నారు.ఈ విషయమై ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

## కులమతాలకు అతీతంగా ఏకత్వం చాటిన ఎల్లంపేట గ్రామం..

**నూతన శివాలయం,బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ముస్లిం సంఘం పెద్ద మనసుతో రూ.20,116 విరాళం..**

**విరాళం అందించిన ముస్లిం సోదరులకు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు..**



**మరిపెడ,ఏప్రిల్19 (సూర్యరేఖ)** కులమతాలకు అతీతంగా ఐక్యతను చాటిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. సామాజిక సౌహార్దం కోసం అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు రావడం విశేషంగా నిలిచింది.ఎల్లంపేట గ్రామంలో నూతన శివాలయం మరియు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ముస్లిం సంఘం పెద్ద మనసుతో రూ.20,116విరాళం అందించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పాల్గొని ఐక్యతను చాటుకున్నారు.కులమత భేదాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరూ ముందుకు రావాలనే సందేశాన్ని ఈ సంఘటన స్పష్టంగా తెలియజేస్తోంది.భక్తి,విశ్వాసంతో పాటు పరస్పర గౌరవం,సోదరభావం సమాజాన్ని బలపరుస్తాయని ఎల్లంపేట ప్రజలు మరోసారి నిరూపించారు.విరాళం అందించిన ముస్లిం సోదరులకు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి సంఘటనలు సమాజంలో ఐక్యతను పెంపొందించి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.మతాలు వేరు అయినా మనసులు ఒక్కటైతేనే నిజమైన అభివృద్ధి సాధ్యమనే సందేశాన్ని ఎల్లంపేట గ్రామం సమాజానికి అందించింది.

## పార్టీ నియమాలకు విరుద్ధంగా జరిగిన చేరికలు చెల్లవు..

**కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు**



**కామారెడ్డి,ఏప్రిల్19(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీలో పార్టీ నియమాలకు విరుద్ధంగా చేరికలు చెల్లవని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు తెలిపారు.ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరిక పార్టీ నియమాలకు విరుద్ధమని,అందువల్ల ఆ చేరిక చెల్లదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన నియమావళి, వ్యవస్థ ఉన్నదని ఆయన తెలిపారు.పార్టీలోకి కొత్తగా సభ్యులను చేర్చే అధికారం కేవలం సంబంధిత పట్టణ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు,పిసిసి అధ్యక్షులు మరియు ఏఐసీసీ ప్రతినిధులకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఈ అధికార పరిధిని అతిక్రమిస్తూ ఎవరైనా వ్యక్తులు స్వేచ్ఛగా చేరికలు నిర్వహించడం పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకమ ని,అలాంటి చర్యలు పార్టీ క్రమశిక్షణను దెబ్బతీస్తాయని ఆయన హెచ్చరించారు.ఇటువంటి చట్ట విరుద్ధమైన చేరికలను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు.అలాగే,పార్టీ నియమాలను ఉల్లంఘిస్తూ ఎవరు అయినా అనధికారికంగా చేరికలు నిర్వహించిన పక్షంలో,వారిపై పార్టీ అధిష్టానం కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని,అలాంటి చేరికలు చట్టపరంగా మరియు సంస్థాగతంగా చెల్లవని పండ్ల రాజు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నియమావళిని కచ్చితంగా పాటిస్తూ పార్టీని బలోపేతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన సూచించారు.

## మల్లెంపాటి లక్ష్మీబాయికి ఘన నివాళులు..



**కారేపల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)**మండల పరిధిలోని మాణిక్యరం గ్రామానికి చెందిన మల్లెంపాటి లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసినదే.వారి దశదినకర్మల సమస్మరణ కార్యక్రమం ఆదివారం మాణిక్యరం గ్రామంలోని వారి స్వగృహంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,బంధుమిత్రులు లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి సేవలను స్మరించుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు, కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి,పాలేరు నియోజకవర్గం బీజేపీ అధ్యక్షుడు నున్న రవి,రిటైర్డ్ ఏఎస్ఐ కామినేని సత్యనారాయణ,డాక్టర్ బిక్కసాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు తుళ్లూరి వెంకటేశ్వర్లు (బాబు),మేకల వీరన్న,ఈదర చలపతిరావు,చాగంటి వెంకటేశ్వర్లు,కాపా చంద్రశేఖరరావు, అడపా పుల్లారావు,తుళ్లూరి పురుషోత్తంరావు,గడిపర్తి వీరభద్రరావు, నాగండ్ల శ్రీనివాసరావు,కరపట్టి సీతారాములు.కేసగాని ఉపేందర్,మాజీ సర్పంచులు ధారావత్ కిషన్,భూక్య సైదా,భూక్యరంగారావు పాల్గొని నివాళులర్పించారు.మృతురాలి కుమారుడు మల్లెంపాటి పుల్లారావు, అల్లుళ్లు సుబ్బారావు, వీరభద్రరావు,రవి తదితర కుటుంబ సభ్యులకు హాజరైన వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శంకర్‌పల్లిలో హలో కిడ్స్ ప్లేస్కూల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్



**శంకర్‌పల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గల బివిఆర్ గార్డెన్ రోడ్డు పక్కన హలో కిడ్స్ ప్లే స్కూల్ ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ...చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ప్రిన్సిపాల్ శిరీష(చైల్డ్ సైకాలజిస్ట్)మాట్లాడుతూ...ఈ పాఠశాలలో బడ్డింగ్ మైండ్స్ చైల్డ్ డెవలప్ మెంట్ సెంటర్ (ఓటి,బిటి, స్పీచ్ థెరపీ)వంటివి ఉంటాయని తెలిపారు.పాఠశాలలో ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్ కెజి,యూకేజీ,డేకేర్ క్లాసులకు అడ్మిషన్లు ప్రారంభమ య్యాయని, వివరాలకు 7386295825,8143364640)ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.స్కూల్ యాజమాన్యం మున్సిపల్ చైర్మన్, స్థానిక నాయకులను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, కౌన్సిలర్లు అశోక్,గణేష్ తదితరులు ఉన్నారు.

## మెరుగైన పారిశుద్ధ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం..

**భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన పట్టణం..**

**మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**మరిపెడ,ఏప్రిల్19(సూర్యరేఖ)** మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలోని పలు వార్డులలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. .సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఆమె కోరారు.ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన మున్సిపాలిటీగా మరిపెడను తీర్చిదిద్దగలమని అన్నారు.స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం,కారేపల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** మాజీ మంత్రి,బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు అంబరాన్ని అంటాయి బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,నిండు నూరేళ్ళు ప్రజా సేవలో,ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన పనిచేయాలని కోరుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత పువ్వాడ అజయ్ కుమార్ కే దక్కుతుందని గుర్తు చేశారు.ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాల తో తులతూగాలని ఆకాంక్షించారు.ఖమ్మం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర ప్రజలకు మంచి చేసిన అజయ్ కుమార్ మళ్లీ వస్తారని,ప్రజలకు నాటి స్వర్ణయుగం పాలన అందిస్తారని అన్నారు. బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో,యువ నేత కేటీఆర్,హరీష్ రావు ఆశీస్సులతో బీఆర్ఎస్ ను రాష్ట్రంలో మరల అధికారంలోకి తీసుకొస్తారని అన్నారు.ప్రజలంతా అజయ్ తోనే ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి బీఆర్ఎస్ నాయకులు యదలపల్లి వీరభద్రం,దుద్దుకూరి కృష్ణ ప్రసాద్,సాయిల నాగేశ్వరరావు, తాళ్లూరి రామారావు,పురస్తపురవు వెంకయ్య,లకావత్ గణేష్,బానోత్ రవి ఈసాల వెంకటేష్,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# మరిపెడ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక తరగతులు ప్రారంభం..

అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యే వరకు ఈప్రత్యేక శిక్షణ తరగతులు..
ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి..
ప్రిన్సిపాల్ అఖ్తరుజ్జమాన్





**మరిపెడ,ఏప్రిల్19(సూర్యరేఖ)** రాబోయే ఐపాస్ (అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ)-2026 పరీక్షల్లో విద్యార్థుల పనితీరును మెరుగుపరచడానికి మరిపెడ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అఖ్తరుజ్జమాన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఫెయిలైన మొదటి మరియు రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఏప్రిల్ 13నుంచి ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ తరగతులు కొనసాగుతు న్నాయని,అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యే వరకు ఈప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా ప్రత్యేక మార్గదర్శకత్వం అందిస్తున్నమన్నారు.అదనంగా విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేయడంతో పాటు నోట్ బుక్స్ కూడా సమకూర్చామని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ విషం, తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి..

చిన్నాబత్ని లక్ష్మీనారాయణ



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్19(సూర్యరేఖ)** తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చినా కానీ తెలంగాణ ఎంపీలు మౌనంగా ఉండడంపై భారత రాష్ట్ర సమితి పార్టీ అసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షులు చిన్నాబత్ని లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్నాబత్ని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో,ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని,దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం అని,వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని వారు గుర్తు చేశారు.అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు.తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని హెచ్చరించారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిన తీరును తెలంగాణ సమాజం గమనిస్తున్నదని,తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకత బిజెపికి నరనరనా నిండి ఉన్నదన్నారు.తేజస్వి సూర్య వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర పోరాట యోధులకు,అమరవీరులకు బిజెపి భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని,ఆపార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని చిన్నబత్ని లక్ష్మినారా యణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకారపూరిత తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు,కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బిజెపి ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు.తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా వీరు అడ్డుకోలేకపోయర న్నారు.తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని,తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీకి రుణపడి ఉంటా..

మహమ్మద్ ఘాజీ



**కామారెడ్డి,ఏప్రిల్19(సూర్యరేఖ)** తెలంగాణ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యునిగా నియమితులైన మొహమ్మద్ ఘాజీ, తెలంగాణ ప్రభుత్వ బీసీ,ఎస్సీ,ఎస్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించేందుకు సహకరించిన షబ్బీర్ అలీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం తనకు గొప్ప బాధ్యతగా భావిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ ఘాజీని అభినందిస్తూ, ఆయనకు ఆశీస్సులు అందించారు.తెలంగాణ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు ఐరేణి సందీప్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## టెస్టా మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక..

మండల కన్వీనర్ గా భూక్యనాగేష్ నాయక్

అధ్యక్షులుగా గుగులోతు మంగీలాల్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా భరత్



**మరిపెడ,ఏప్రిల్19(సూర్యరేఖ)** టెస్టా మరిపెడ మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సభాధ్యక్షులు భూక్య నాగేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ షెడ్యూల్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టెస్టా) సమావేశా నికి టెస్టా రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగినది.మండల నూతన కన్వీనర్ గా భూక్యనాగేష్ నాయక్,అధ్యక్షులుగా గుగులోతు మంగీలాల్ నాయక్ ,ప్రధాన కార్యదర్శిగా భరత్,కోశాధికారి గుగులోతు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులుగా గుగులోతు లింగానాయక్,అర్జున్ నాయక్,గౌరవ సలహాదారులుగా లూనావత్ హేమ్లు నాయక్,గుగులోతు నామానాయక్, గుగులోతు మంగునాయక్,సోముల,ఉపాధ్యక్షులుగా జి. కృష్ణ,మంగు, బిహారి ,రవీందర్, కార్యదర్శులుగా లక్ష్మణ్,జగన్,వీరన్న,మహిళా కార్య దర్శిగా కళ్యాణి,అరుణ,రజిత,ప్రచార కార్యదర్శులుగా రవి,సాంస్కృతిక కార్యదర్శులుగా లాలాచంద్,భీమా తదితరులను నియమించడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ షెడ్యూల్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రామలక్ష్మణులను కించపరిచిన నటుడు ప్రకాశ్ రాజ్ హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి..



**నాంపల్లి ,హైదరాబాద్,ఏప్రిల్ 19 (సూర్యరేఖ)** రామ లక్ష్మణులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యల వల్ల హిందువుల మనోభావాల దెబ్బ తిన్నాయని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ. ..హిందువులు ఎంతో పవిత్రంగా కొలిచే భగవంతుడు రాముడు ,లక్ష్మణుడిని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలతో హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేసారు.రామ లక్ష్మణులు ఉత్తరభా రతదేశం నుంచి వచ్చిన వలస కూలీలు,ఉత్తరభారతదేశానికి చెందిన రామలక్ష్మణులు దక్షిణాదికి చెందిన రావణుడి పొలంలో పండ్లను దొంగతనం చేశారని,అయితే రామలక్ష్మణులను వలస కూలీలు అంటూ ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించడం వల్ల హిందువుల మనోభావాల దెబ్బతీశాం న్నారు.ప్రకాష్ రాజ్ కు దమ్ము ధైర్యం ఉంటే తిరుపతికి రావాలని,వారం రోజుల్లోగా హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని గున్నాల రంగారెడ్డి డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రచేస్తుంది..

**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం పేద,మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు కుట్ర చేయడం సరికాదని,ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు కూడా సరైంది కాదని,పునః సమీక్షించు కోవాలని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ కోరారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ...ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపిన విద్యార్థులను చేర్చుకున్నారన్నారని,అలాంటిది ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి మొట్టికాయలు వేయాల్సింది.పోయి ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పిచ్చి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని హైకోర్టు చెప్పడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలో పేద,మధ్యతరగతి వర్గాల విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్నారని,ఫీజు రీయింబర్స్ మెంట్ పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 15లక్షల పైనేనే ఉన్నారన్నారు.విద్యార్థుల ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి ఫీజు బకాయిలు వసూళ్లు చేసుకోమని చెప్పడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం సరైంది కాదని,అది పేద విద్యార్థుల చదువులకు గొడ్డలి పెట్టు లాంటిదని,తక్షణమే తీర్పును పున:సమీక్ష చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని,పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగానే రేవంత్ సర్కార్ పని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయిబర్స్మెంట్,స్కాలర్షిప్స్ లను విడుదల చెయ్యాలని దేవర వంశీ డిమాండ్ చేసారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి..







ఉప్పల్ ప్రెస్ క్లబ్(ప్రింట్,ఎలక్ట్రానిక్)డైరీని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్19(సూర్యరేఖ)**జర్నలిస్టుల సంక్షేమం,అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.జర్నలిస్టులంతా ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చని సూచించారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్(ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా)నూతన సంవత్సర -2026 డైరీ ఆవిష్కరణ భగాయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో జరిగింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్(పి,ఈ) అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్,క్లబ్ ప్రధాన సలహాదారు కంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి మాట్లాడారు.

**జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతా..**

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జర్నలిస్టుల సమస్యపై రానున్న అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడనున్నట్టుగా ఎమ్మెల్మే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ ప్రాంత జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన ప్లాట్ల విషయాన్ని కూడా అసెంబ్లీలో లేవనెత్తనున్నట్టుగా చెప్పారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం చేయనున్నట్టుగా చెప్పారు.అర్హులైన జర్నలిస్టులందరికీ కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించేలా కూడా కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి,వివిధ పార్టీల నాయకులు తాడూరి శ్రీనివాస్, గంధం నాగేశ్వరరావు,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఆకారపు అరుణ్‌పటేల్,నెర్ధం భాస్కర్‌గౌడ్,కోల రవికుమార్‌గౌడ్,ఎండి.రఫిక్,కంది శ్రవణ్ కుమార్, జలీల్‌పాషా,గుడి మధుసూదన్‌రెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి,పిట్టల నరేష్,తెలంగాణ సంపత్,నాగరాజు,చల్ల వీరారెడ్డి,మార్నేని ఫణీంద్ర, గోనె శ్రీకాంత్ ముదిరాజ్,పూజల ప్రభాకర్, కొంపల్లి రవీందర్,ఈరెల్లి రవీందర్‌రెడ్డి,పల్లె నర్సింగ్‌రావు, సకినాల ప్రసాద్,మేకల దయాసాగర్‌రెడ్డి,తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శులు ఆనంద నరసింహారెడ్డి,పంబిళ్ల కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్లు ఓంకార్ సంతోష్, పయ్యావుల సంతోష్,క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్షలు..

**కారేపల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ మోడల్ పాఠశాల ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు ఆదివారం కారేపల్లి మండల కేంద్రంలో ప్రశాంతంగా,కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య విజయవంతంగా ముగిశాయి.విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయే ఈ పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

**నిబంధనల అమలు--పకడ్బందీ నిర్వహణ..**

పరీక్షా కేంద్రాలకు వచ్చిన ప్రతి విద్యార్థిని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి,ప్రవేశ పత్రాలను పరిశీలించిన అనంతరం మాత్రమే లోపలికి అనుమతించారు. బోర్డు నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించారు .పర్యవేక్షకులు విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయడానికి సహకరించారు.దమండలంలోని రెండు ప్రధాన కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా,అనుభవజ్ఞులైన అధికారులు పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. జెడ్పీఎస్ఎస్ కేంద్రంలో కేంద్రాధికారిగా టి.శారద, ఉపాధికారిగా భూక్యరాంకోటి విధులు నిర్వర్తించగా,టీజీఎంఎస్ కేంద్రంలో కేంద్రాధికారిగా అజ్మీరా పద్మ,ఉపాధికారిగా భూక్యనర్సింహా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. తాగునీరు,విద్యుత్,విద్యార్థుల కూర్చునే ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన విద్య అందించడంలో ఇటువంటి ప్రవేశ పరీక్షలు కీలకమని పేర్కొన్నారు.



**మౌలిక వసతులు--విద్యార్థుల ఉత్సాహం..**

పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు ఉండటంతో విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షలు రాశారు.మోడల్ పాఠశాలల్లో లభించే నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యపై గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ఆసక్తి హాజరు శాతంలో స్పష్టంగా కనిపించింది.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## గంగదేవి గుట్టను సందర్శించిన జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు

**కారేపల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీలో ఇటీవల కాలంలో గోదాం కొరకు త్రవ్వుతున్న మట్టిని గ్రామస్థులు ఆడుకున్న విషయం తెలిసిందే..గుట్టపైన ఉన్న కాళికదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామస్థులు,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావుని ఆహ్వానించడంతో వారి కోరిక మేరకు అమ్మవారిని సందర్శించుకోవడం జరిగింది.ఇక్కడ పురాతన సమ్మక్క సారలమ్మ గద్దెలను కూడా దర్శించుకోవడం జరిగింది. మట్టి త్రవ్వకాల వల్ల గద్దెలకు సపోర్ట్ లేకుండా పోయింది.కాళిక దేవి విగ్రహంకు కూడా సపోర్ట్ లేకుండా పోయింది.కావున సంబంధించిన వారితో క్వారీ పుడిపించాలి అని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు,తోగర శ్రీను, లక్ష్మీనర్స్,రామారావు గుట్టకింద గుంపు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బకాయిల వసూలు కోసం సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌధ..

కార్మికులు తరలిరావాలని సిఐటియు నేతలు పిలుపు



**మందమర్రి,ఏప్రిల్ 19(సూర్యరేఖ)** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిల వసూలు కోసం ఈనెల 28న "చలో విద్యుత్ సౌధ"కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు యూనియన్ నేతలు వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మందమర్రి యూనియన్ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ మాట్లాడుతూ...కార్మికుల శ్రమతో లాభాల్లోకి వచ్చిన సింగరేణి సంస్థకు విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోతున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. బకాయిలు పెరగడం వల్ల సంస్థకు నిధుల కొరత ఏర్పడి,కార్మికులకు నాణ్యమైన పనిముట్లు,వైద్య సదుపాయాలు,క్వార్టర్ల మరమ్మతులు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.బకాయిలు చెల్లించని సంస్థలకు బొగ్గు సరఫరా,విద్యుత్ సరఫరా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డివిడెంట్లు, సిఎస్ఆర్,డిఎంఎఫ్టి నిధులపై చూపే శ్రద్ధను బకాయిల వసూలుపై కూడా చూపాలని కోరారు.అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ జరగకపోవడం నిరాశ కలిగించిందని,ముఖ్యమంత్రి ప్రకటించిన మెడికల్ బోర్డు ఏర్పాటు కూడా ఇంకా జరగలేదని విమర్శించారు.అనంతరం బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ... బకాయిలు వసూలు చేయకపోతే సంస్థ లాభాలకు ప్రయోజనం ఉండదన్నారు.కార్మికులు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల తో బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, అప్పులపై వడ్డీల భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి బకాయిలు ఇప్పించి సింగరేణి సంస్థను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జోరుక వెంకటేష్,ధనిశెట్టి సురేష్, బద్రి ఆదర్శ్,బాసబోయిన కుమారస్వామి,బుద్దే సురేష్, కలవల శ్రీనివాస్, కరుణాకర్,జుట్టు అజయ్,అలవాల సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అడక్వసి విధానాన్ని రద్దు చేయాలి..

టెస్టా రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ శంకర్ నాయక్



**మరిపెడ,ఏప్రిల్19(సూర్యరేఖ)** గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అడక్వసి విధానాన్ని రద్దు చేయాలని టెస్టా రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ శంకర్ నాయక్ అన్నారు.ఆదివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సభాధ్యక్షులు భూక్య నాగేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన టెస్టా తెలంగాణ షెడ్యూల్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. .గిరిజన ఉద్యోగ,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అడక్వసి విధానాన్ని రద్దు చేయాలని,ఉన్నత చదువుల కొరకు ఉన్న జీవో 342 తిరిగి పునరుద్ధరించాలన్నారు.సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న సెలవును ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో లంబాడ కులం మూడవ స్థానంలో ఉండడం సంతోష తగ్గ విషయమని జనాభా తమాషా ప్రకారం రావలసిన బెనిఫిట్లను మాకు కల్పించాలని గుర్తు చేశారు.అనంతరం టెస్టా మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు.నూతన కన్వీనర్ గా భూక్యనాగేష్ నాయక్,అధ్యక్షులుగా గుగులోతు మంగీలాల్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా భరత్,కోశాధికారి గుగులోతు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులుగా గుగులోతు లింగానాయక్,అర్జున్ నాయక్,గౌరవ సలహాదారులుగా లూనావత్ హేమ్లు నాయక్,గుగులోతు నామానాయక్, గుగులోతు మంగు నాయక్,సోముల,ఉపాధ్యక్షులుగా జి. కృష్ణ,మంగు, బిహరి, రవీందర్ కార్యదర్శులుగా లక్ష్మణ్,జగన్,వీరన్న,మహిళా కార్యదర్శిగా కళ్యాణి,అరుణ,రజిత,ప్రచార కార్యదర్శులుగా రవి ,సాంస్కృతిక కార్యదర్శులుగా లాలాచంద్,భీమా తదితరులను ఎన్నుకున్నారు.

# సవార్ లచ్చమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా వర్ధిల్లాలి..







కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి

పురుషోత్తమాయగూడెం గ్రామంలో ఘనంగా సవార్ లచ్చమ్మ పండుగ

**మరిపెడ,ఏప్రిల్19(సూర్యరేఖ)** దళితుల ఆరాధ్యదైవం అయిన సవార్ లచ్చమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి అన్నారు.ఆదివారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామంలో సవార్ లచ్చమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకలకు అభినవ్ రెడ్డి హాజరై అక్కడ కాలనీ వాసులతో కలిసి సవార్ లచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నూకల అభినవ్ రెడ్డి మాట్లాడుతూ...సవార్ లచ్చమ్మ పండుగను కాలనీ వాసులందరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాల న్నారు. తల్లి దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు,రైతులు సుభిక్షంగా ఉండాలి ఆకాక్షించారు.సవార్ లచ్చమ్మ ఆలయ అభివృద్ధికి తన వంత సహకారం అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లందాసు వెన్నెల నాగరాజు ,నాయకులు షేక్ అఫ్జల్,పటేల్ దుర్గయ్య, ఉత్తేజ్,దళిత పెద్దలు,దళిత నాయకులు,గ్రామ దళితులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ 33శాతం రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్,

ఇండియా కూటమికి బుద్ధి కలిగించాలని

గాంధీకి వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**ఉప్పల్,ఏప్రిల్19(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళల సాధికారత కోసం 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి,మహిళలను ప్రోత్సహించేందుకు కృషి చేయగా మహిళల ఎదుగుదల కోసం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే అడుగు అయితే,కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి ఈ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం పట్ల వారు సిగ్గుపడాలి,మహిళల హక్కుల గురించి మాట్లాడే వారు,ఆచరణలో మాత్రం మహిళల ఎదుగుదలకు అడ్డుకట్ట వేయడం వారి ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంది.రాహుల్ గాంధీ తీరుతెన్నులు మహిళల ఎదుగుదలకు అడ్డంకిగా మారి,మహిళలకు 33శాతం రిజర్వేషన్ అందకుండా చేశారు.మాటల్లో మద్దతు,పనుల్లో వ్యతిరేకత ఇదే వారి అసలు రాజకీయ ధోరణి,ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు శామీర్‌పేట్ ధర్మారెడ్డి,బాలవంత చారి,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ,నామ అనిత,జనరల్ సెక్రటరీ తీగ విఠల్ రావు ముదిరాజ్,నమ శ్రవణ్, కోశాధికారి దువ్వల రమేష్,బిజెపి నాయకులు పంజాల శ్రవణ్ గౌడ్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,శ్రీధర్ గుప్త,నర్సిరెడ్డి,బసవరాజు,విజయ్, యువ మోర్చా అధ్యక్షుడు అదేపు రమేష్,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బాజా జయరామ్,తోకలిసి గాంధీకి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మార్నేని ఫణీంద్ర



మాట్లాడుతూ...మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును రాహుల్ గాంధీ,ఇండియా కూటమి వ్యతిరేకిస్తూ,బిల్లును ఆమోదించకుం డా అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం బయటప డిందని తెలిపారు.మహిళలపై వారి వైఖరి ఏంటో ప్రజలు గమనిస్తు న్నారని అన్నారు.మహిళల హక్కులను ఎవరూ శాశ్వతంగా అడ్డుకోలేరని, మహిళా శక్తి ఎదిగితే దేశం ఎదుగుతుందని న్యాయం ఆలస్యమవచ్చు కానీ ఆగదు,మహిళల హక్కులను గౌరవించడం మన బాధ్యత.. .లిమహిళల హక్కులను అడ్డుకున్నరేమో కానీ మహిళా శక్తిని ఎప్పటికీ తట్టుకోలెరు ఇదే నిజమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అరుణ్ అభిరామ్, రాజశేఖర్,రవితేజ,రాజేందర్,మహేష్,బాజా సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న కాపురపు రవికుమార్

**మందమర్రి,ఏప్రిల్19(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా సాహిత్య రంగానికి గర్వకారణమైన సంఘటన ఒకటి వెలుగుచూసింది. జిల్లాకు చెందిన యువ కవి కాపురపు రవికుమార్ తెలంగాణ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు.తెలంగాణా సాహిత్య అకాడమీ సౌజన్యంతో,కవులు,కళాకారుల ఐక్యవేదిక, జనగామ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్రస్థాయి నగదు బహుమతుల మినీ కవితల పోటీలు ఘనంగా జరిగాయి.ఈ పోటీల్లో మంచిర్యాల జిల్లా,మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన యువ కవి కాపురపు రవికుమార్ (విరాగి)తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుని ప్రథమ స్థానం సాధించారు."నువ్వు–నేను వేరేట్లైతంరా"అనే శీర్షికతో ఆయన రచించిన కవిత భావవ్యక్తీకరణ, సామాజిక స్పృహ,భాషా సరళితో న్యాయనిర్ణేతలను మెప్పించి మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు.ఆదివారం జనగామలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల సమక్షంలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ యక్షగాన కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య,తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి,కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా.నందిని సిధారెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ స్మారక అవార్డు గ్రహీత నెల్లుట్ల రమాదేవి తదితరులు విజేత రవికుమార్‌ను అభినందిస్తూ శాలువా,స్మారక చిహ్నాలతో సత్కరించారు.యువ కవిగా ఎదుగుతున్న రవికుమార్ సాధించిన ఈ విజయం ప్రాంతీయ సాహిత్యానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.కవిత్వం ద్వారా సమాజానికి మంచి సందేశాలు అందించాలని ఆకాంక్షించారు.యువ కవి సాధించిన ఈవిజయంతో మంచిర్యాల జిల్లాకు మరోసారి సాహిత్య కీర్తి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయం పట్ల పొన్నారం గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.గ్రామ సర్పంచ్ పెంచాల మధు,మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు మా సంతోష్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్యతో పాటు





గ్రామస్థులు,సన్నిహితులు,తోటి కవులు సాహిత్య రంగానికి వన్నె తెచ్చిన యువ కవి రవికుమార్‌కు అభినందనలు తెలియజేస్తూ, సాహిత్య ప్రస్థానానికి దక్కిన గొప్ప గౌరవమని, ఆధునిక కవిత్వంలో తన కలం ద్వార అమూల్యమైన రచనలతో తెలుగు సాహితీ రంగానికి విశిష్ఠ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## యువకుడు అదృశ్యం..



**జల్ పల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందిన ఆదిలా సంజీవకు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.అతని కుమారుడు ఆదిల్ల భరత్ కుమార్ (30)కు ఒక నెల క్రితం నందివనపర్తి నివాసి అయిన పూజ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది.అయితే ఈనెల 18న మధ్యాహ్నం సుమారు 2గంటలకు భరత్ కుమార్ ఫోన్ ద్వారా తన తండ్రి సంజీవకు సందేశం పంపాడు.తన నిశ్చితార్థం తర్వాత తాను రక్త క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు తెలిసిందని తెలియజేశాడు.అతను ఈ విషయాన్ని కుటుంబంతో పంచుకోలేకపోతున్నానని,ఇంట్లో ఉండే లేనని, అందువల్ల వెల్లిపోతున్నానని పేర్కొన్నాడు.నాకోసం వెతక వద్దు అని చెప్పి,గుర్తు తెలియని ప్రదేశానికి వెళ్ళిపోయాడు.ఆదిల్ల సంజీవ తన కుమారుడు మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉంది.దీంతో సంజీవ చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద తన కుమారుడి గురించి వెతికిన ప్రయోజనం లేకపోవడంతో,పహాడీషరీఫ్ పోలీసులను ఆశ్రయించి,ఫిర్యాదు చేశాడు.అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ జేఏసీ నేత నేర్థం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ జనజాగరణ జాతరకు తరలి వెళ్లిన బీసీ నేతలు



**ఉప్పల్,ఏప్రిల్19(సూర్యరేఖ)** మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిసి జన జాగరణ జాతర కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గంబీసీ జేఏసీ నాయకులు నేర్థం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున బీసీ నాయకులు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి బయలుదేరి వెళ్లి సభను దిగ్విజయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిలుకనగర్ బిసి కన్వీనర్ వెంకటేష్, బీసీ స్టేట్ కో-కన్వీనర్ గజ్జెల సత్యరాజ్ గౌడ్,పుప్పాల వెంకటేశ్వర్లు,బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, జేరిపోతుల నాగరాజుగౌడ్,బోడ విద్యాసాగర్, నాగార్జున, సకినాల ప్రసాద్,శ్రవణ్ గౌడ్,రాజునేత, సుమన్,మహిళా నాయకురాలు మట్ట జయంతి గౌడ్,రాజేశ్వరి,ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి..



**జల్ పల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** నిరుపేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి పనిచేస్తుందని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్,శ్రీ రామకాలనీకి చెందిన రుమాల్ రమాదేవి భర్త అనారోగ్యంతో బాధపడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకున్నారు.మేరకు మంజూరైన 60వేల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే సబితారెడ్డి,బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం బిఆర్ఎస్ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి,ఉస్కెమూరి నిరంజన్ నేత, నాయకులు కొంగరి సుభాష్,గుండు నర్సింగ్,కాట్రగడ్డ వాసుబాబు తదితరులు ఉన్నారు

## విజయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం రమేష్



**కామారెడ్డి,ఏప్రిల్19 (సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ జన్మదిన సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల అనుచరుడు నీలం రమేష్ ఆదివారం విజయమ్మ స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ.. .భగవంతుని దయతో విజయమ్మ నిండు నూరేళ్లు జీవించాలని కోరుకున్నట్లు నీలం రమేష్ తెలిపారు.

# సైడ్ డ్రైనేజీ మధ్యలో విద్యుత్ స్తంభం..

భయాందోళనలో స్థానికులు..

పగటిపూట వెలిగిన వీధి దీపాలు..

ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ మెరుగు రాము





**మరిపెడ,ఏప్రిల్19(సూర్యరేఖ)** మరిపెడ పట్టణంలోని సీతారాంపురం నాలుగో వార్డులోని సైడ్ డ్రైనేజీ మధ్యలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడం స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు దారి తీస్తోంది.పురాతనంగా మారిన ఈ స్తంభం గాలివానల సమయంలో ఎప్పుడు కూలిపోతుందోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విద్యుత్ స్తంభం వల్ల డ్రైనేజీ ప్రవాహం ఆగిపోవడంతో వర్షాకాలంలో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు.ఈ సమస్యను స్థానికులు మున్సిపల్ చైర్పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,వార్డు కౌన్సిలర్ మెరుగు రాము వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.దీంతో ఆదివారం విద్యుత్ శాఖలైన్ ఇన్స్పెక్టర్ యాకుబ్ అలీ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని స్తంభాన్ని పరిశీలించారు.ఇదే సమయంలో నాలుగో వార్డులో పగటిపూట కూడా వీధి దీపాలు వెలుగుతున్న అంశంపై కౌన్సిలర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పగలు లైట్లు ఎందుకు వెలుగుతున్నాయి అంటూ విద్యుత్ అధికారులను ప్రశ్నించారు.దీనిపై స్పందించిన అధికారులు ఉదయం సమయాల్లో లైట్లు ఆపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా డ్రైనేజ్ కాలువలో ఉన్న కరెంటు స్తంభాన్ని తక్షణమే తొలగించి,సరైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఈ పరిశీలనలో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము, మైనార్టీ నాయకుడు యాకుబ్ పాషా,లైన్ ఇన్స్పెక్టర్ యాకుబ్ అలీ,ఈఎల్ఎం నాగమల్లు,విద్యుత్ శాఖ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓ హిందూ మేలుకో..నీ ధర్మం తెలుసుకో

# మామిడిపల్లిలో హిందూ సమ్మేళన మహాసభ

ముఖ్యఅతిథులుగా సనాతన వైదిక ధర్మప్రచారకులు శ్రీకాంతేంద్రస్వామి,వ్యాపారవేత్త ఎడ్ల కృష్ణారెడ్డి, వక్తలు గరుండ విజయ్ కుమార్,వాణి తక్కువ భాయి



**జల్ పల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)**ంప్రతి హిందువు మేలుకొని,తన ధర్మం గురించి తెలుసుకొని,హిందూ ధర్మ రక్షణకు కృషి చేయాలని, సనాతన వైదిక ధర్మ ప్రచారకులు శ్రీకాంతేంద్రస్వామి అన్నారు.ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళు పూర్తి చేసుకున్న సందర్భంగా జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్,మామిడిపల్లి గ్రామం,ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఆదివారం హిందూ సమ్మేళన సభను నిర్వహించారు.మామిడిపల్లి హిందూ సమ్మేళనం సమితి సభ్యుల అధ్యక్షతన జరిగిన సభలో, పీఠాధిపతులు సనాతన వైదిక ధర్మ ప్రచారకులు జగద్గురు శ్రీకాంతేంద్రస్వామి,ముఖ్యఅతిథిగా వ్యాపారవేత్త ఎడ్ల కృష్ణారెడ్డి, ముఖ్యవక్తలుగా భాగ్యనగర్ విభాగ్ భౌతిక్ ప్రముఖగరుడ విజయ్ కుమార్,దుర్గావాహిని తెలంగాణ ప్రాంత సంయోజిక వాణి సక్కుబాయి పాల్గొన్నారు.ఈ హిందూ సమ్మేళనంలో ముందుగా గోమాత పూజచేసి, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేశారు.సభకు విచ్చేసిన ముఖ్యఅతిథులు మాట్లాడుతూ...భారతదేశంలో జన్మించిన ప్రతి ఒక్కరు హిందువులేనని, హిందూమతం ప్రపంచంలోనే అన్నిటికన్నా ప్రాచీనమైందన్నారు. అలాంటి దేశంలో హిందువుల గుళ్లను ధ్వంసం చేయడం ,హిందువులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని, అదేవిధంగా గోహత్యలు,మతమార్పిడి వంటివి జరుగుతున్నాయని,అలాంటివి ఆపాలంటే ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఆధ్యాత్మిక సాంప్రదాయం హిందూ ధర్మం అతి పురాతన సంస్కృతి అని,దీనినే సనాతన ధర్మం అంటారని,హిందూ ధర్మంపై, హిందువులపై ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని,యువతకు ధర్మం పట్ల అవగాహన కల్పించి,హిందువులంత సంఘటితం కావాలని సూచించారు.హిందూ ధర్మం గొప్పతనం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని,ధర్మరక్షణకు కృషి చేయాలన్నారు.హిందువులందరినీ సంఘటితం చేయడంతో పాటు అన్ని కులాలు,మతాలు ఏకమై హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు.ఈ సమ్మేళన సభలో పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ సభ్యులు,గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు,మామిడిపల్లి గ్రామ పెద్దలు, మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## అందరికీ అందుబాటులో నాణ్యమైన సదుపాయాలతో ఎకోరైజ్ ప్రాజెక్టు..

'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్'ఆధ్వర్యంలో రాజేంద్రనగర్?లో ప్రారంభంలో చిన్న జీయర్ స్వామి



**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** భాగ్యనగరంలోని రాజేంద్రనగర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' ప్రతిష్టాత్మక నివాస ప్రాజెక్ట్ 'ఎకోరైజ్'కు ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు.శ్రీత్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య సమక్షంలో వారి మంగళాశాసనాలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీచినజీయర్? స్వామి మాట్లాడుతూ..."ప్రతి ఒక్కరూ మంచి ఇల్లు కోరుకుంటారు,కానీ నిజమైన ప్రశాంతత మనస్సులోనుంచే రావాలి,ఆప్రశాంతతను కలిగించే వాతావరణం కలిగిన ఇళ్లు నిర్మించడమే ముఖ్యం" అని పేర్కొన్నారు.పరశురామ జయంతి,అక్షయ తృతీయ వంటి పుణ్యదినాల్లో ఇలాంటి శుభకార్యాన్ని ప్రారంభించడం శ్రేయస్కరమని ఆశీర్వదించారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ...ప్రాజెక్టు గురించి వివరించారు.ప్రకృతి సౌందర్యం,ఆధునిక సౌకర్యాల సమ్మిళితంగా రూపుదిద్దుకుంటున్న ఈ 'ఎకోరైజ్' ప్రాజెక్ట్ ఆకర్షణీయంగా నిలుస్తోందన్నారు.సుమారు 5.24 ఎకరాల విస్తీర్ణంలో కేవలం 516 యూనిట్లతో తక్కువ జనసాంద్రతతో ప్రణాళిక రూపొందించారన్నారు.100 శాతం వాస్తు ప్రమాణాలతో 3,4 బీహెచ్?కే ఫ్లాట్లు 2,250 నుంచి 4,695 చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రాజెక్ట్‌లో పచ్చదనానికి పెద్దపీట వేస్తూ 1.2 ఎకరాల్లో ల్యాండ్‌స్కేపింగ్,33,000 చదరపు అడుగుల 'స్కై గార్డెన్స్' ఏర్పాటు చేస్తున్నారన్నారు.అదనంగా 57,000చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ7 అంతస్తులతో గ్రాండ్ క్లబ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారన్నారు.ఔటర్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉండటంతో గచ్చిబౌలి,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,హైటెక్ సిటీ,శంషాబాద్ విమానాశ్రయాలకు సులభంగా చేరుకునే సౌలభ్యం ఉందన్నారు.సమీపంలో విద్యాసంస్థలు,ఆధునిక వైద్యశాలలు,జీఎంఆర్ బిజినెస్ పార్క్ ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత బలం చేకూరుస్తోందన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా,నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.తక్కువ ఖర్చుతో మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ,ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరింత విస్తరణకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.దక్షిణ హైదరాబాద్‌లో నివాసాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని,లాంచింగ్ సందర్భంగా పరిమిత కాలం పాటు ప్రత్యేక ధరలను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాజేంద్రనగర్ కారిడార్‌లో ప్రీమియం గృహాలను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది సువర్ణావకాశమని వారు వివరించారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై ధర్మారం రైతు వేదికలో లైవ్ ప్రసారం..

ప్రజా ప్రతినిధులు,రైతు సోదరులు,మహిళా రైతులు,రైతు సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించాలి..

మరిపెడ మండల వ్యవసాయశాఖ అధికారి వీరాసింగ్



**మరిపెడ,ఏప్రిల్19(సూర్యరేఖ)** 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యాసంగి 2025-26 రెండవ విడత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు.ఈ కార్యక్రమం ఈనెల 20వ తేదీ సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్పల్లి గ్రామంలో నిర్వహించబడుతుంది.ముఖ్యమంత్రి సందేశంతో పాటు ఈ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు.మరిపెడ మండలం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ధర్మారం రైతు వేదికలో ఈ లైవ్ ప్రసారం 20తేదీ సాయంత్రం 5గంటలకు జరుగనుందని,ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు,రైతు సోదరులు,మహిళా రైతులు,రైతు సంఘాల సభ్యులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించాలని మరిపెడ మండల వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ వర్గీకరణ,కులగణనలో నేతకానీ మహర్ వర్గానికి అన్యాయం..


నేతకానీ మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు




**మంచిర్యాల,ఏప్రిల్19(సూర్యరేఖ)** ఎస్సీ వర్గీకరణ,తాజా కులగణనలో నేతకానీ మహర్ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని నేతకానీ మహర్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు,రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ల రాజమల్లు ఆవేదన వ్యక్తం చేశారు. నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో నేతకానీల జనాభా 15లక్షలకు పైగా ఉన్నప్పటికీ, ఇటీవల నిర్వహించిన కులగణనలో కేవలం 1,70,254 మంది మాత్రమే ఉన్నట్లు చూపించారని వారు ఆరోపించారు.ఈ తప్పుడు లెక్కల కారణంగా ఎస్సీ వర్గీకరణలో తమ వర్గం తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు.నేతకానీలను మాలసాలె వర్గంతో కలిపి చూపించడం పూర్తిగా తప్పుడు చర్య అని,ఈ రెండు వర్గాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.మాలలతో కలిపి ఉంచడం వల్ల నేతకానీ వర్గం రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో వెనుకబడుతోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజు మాట్లాడుతూ...నేతకాని వర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నేతకాని కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించి,తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కామెర అనూష,జిల్లా ఉపాధ్యక్షులు జాడి తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి కొండగొర్ల శ్రీనివాస్,నస్పూర్ మండల అధ్యక్షుడు దుర్గం శివరాం,బేంబడి గురువయ్య,ముడిమడుగుల శ్రీనివాస్,జునుగురు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సూర్యతేజ క్షమాపణలు చెప్పాలి..

ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ తెలంగాణ హెడ్ గిగ్ వర్కర్ల అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రావుఫ్



**జల్ పల్లి,ఏప్రిల్19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని కించపరిచే విధంగా బిజెపి ఎంపీ తేజస్వి సూర్యతేజ భారత్-పాకిస్తాన్ తో పోల్చుతూ పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ,తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ తెలంగాణ హెడ్ గిగ్ వర్కర్ల అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ రావుఫ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన శుక్రవారం షాహీన్ నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ...బిజెపికి తెలంగాణ రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో,పార్లమెంట్ లో ఎంపీ సూర్యతేజ చేసిన వ్యాఖ్యలతో అర్థమవుతుందని అన్నారు.ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం నుంచి బిజెపి తరఫున విజయం సాధించి,కేంద్ర మంత్రులుగా ఉన్నవారు స్పందించాలని డిమాండ్ చేశారు.ఎంపీ సూర్యతేజ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి,పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణపై అవాక్కులు,చివాకులు చేస్తే సహించేది లేదని అబ్దుల్ రౌఫ్ హెచ్చరించారు.

# ప్రతి కార్మికుడు లేబర్ కార్డు,ఈ-శ్రమ కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలి..






సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** ప్రతి కార్మికుడు కార్మిక శాఖ అందించే లేబర్ కార్డు,ఈ-శ్రమ్ కార్డులకు దరఖాస్తు చేసుకొని అందుకోవాలని,తద్వారా ప్రభుత్వం అందించే ఫలాలను పొందాలని సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఏఐటియుసి,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండలం సమితి ఆధ్వర్యంలో సిపిఐ ఏఆర్ దేవరాజ్ భవన్ లో లేబర్ కార్డులు,ఈ-శ్రమ్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని,భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు.భవన నిర్మాణ కార్మికులు లేబర్ అడ్డాలు మండలంలో చింతల్ మెట్,శివరాంపల్లి,రాజేంద్రనగర్ లేబర్ అడ్డా హైదర్ గూడ లేబర్ అడ్డా,బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ,బిఓసి తరపున 60 మందికి లేబర్ కార్డులు దరఖాస్తు చేయించారు.గతంలో అప్లై చేయించుకున్న వారికి లేబర్ కార్డులు అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె.ఆనంద్ గౌడ్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె.విజయ ఆనంద్ గౌడ్,కార్యాలయం కార్యదర్శి జి. సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు జే.సదానంద గౌడ్,మధు,భారత జాతీయ మహిళా సమైక్య మండల ఉపాధ్యక్షురాలు కుక్కునూరు వాణి,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు ఎండీ సలీం,భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతే దేశ భద్రతకు బలం..





లక్ష్మీగూడలో హిందూ సమ్మేళన కార్యక్రమం..

**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** ప్రతి హిందూ సోదరుడు సంఘటితమై పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని భాగ్యనగర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రమాకాంత్ శర్మ అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడలో హిందూ మహా సమ్మేళన్ శ్రీహనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రమాకాంత్ శర్మ,ఆర్ఎస్ఎస్ ప్రమోదక్ చెవ్వ మహేష్, విజయలక్ష్మి,ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా దేశమంతా జరుగుతున్న హిందూ సమ్మేళనాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని లక్ష్మీగూడలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ భద్రతకు హిందువుల ఐక్యత అవసరమని,ప్రతి హిందువు చైతన్యవంతుడై దేశ రక్షణకు,హిందూ ధర్మ రక్షణకు నడుము బిగించాలని పిలుపునిచ్చారు.హిందూ ఆడబిడ్డలు ల్యాండ్ జియాది,లవ్ జియాదిల చేతిలో మోసపోతున్నారని,వారి వలలు ఆడబిడ్డలు పడకుండా వారిని తల్లిదండ్రులు చైతన్యవంతులను చేయాలని సూచించారు.ఆర్ఎస్ఎస్ చరిత్ర,సంఘం చేసిన సేవా కార్యక్రమాలు, హిందువుల సంఘటితం గురించి హిందూ ధర్మంలో పాటించాల్సిన విషయాలను చక్కగా వివరించారు.అందరూ ఐకమత్యంతో హిందూ పండుగలను వైభవంగా జరుపుకొని,కట్టు బొట్టు హైందవ శ్రీ అలంకరణ గొప్పతనాన్ని భావితరాలకు తల్లులు తెలియపరచాలని,ప్రతి హిందువు గర్వంగా హిందూ ధర్మాన్ని ప్రచారం చేయాలని సూచించారు.హిందువులంతా ఐక్యమత్యంతో ఉంటే ఈ దేశాన్ని ఏ ఒక్కరు ఏమి చేయలేరని అన్నారు.హిందూ సమ్మేళన సభకు అధిక సంఖ్యలో మహిళలు స్థానిక ప్రజలు హాజరు కావడం ఆనందకరం అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ శ్రీరామ నామ పారాయణ,హనుమాన్ చాలీసా పారాయణ చేసి మానసిక ప్రశాంతతను



పొందాలని, భావితరాలకు చక్కని క్రమశిక్షణను రామాయణ మహాభారత భాగవత గ్రంథాల నుండి గొప్ప వ్యక్తుల జీవిత గాధలతో తెలియపరచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీగూడ వాసులు,యువకులు, హిందూ సమ్మేళనం ప్రతినిధులు,రాష్ట్రీయ స్వయం సేవా సంఘం,ప్రముఖులు,సంఘ సేవకులు అడికే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి..

హిందువులు ఐకమత్యంగా ముందుకు సాగాలి..

ఘనంగా కిస్మాత్ పూర్ లో హిందూ ధర్మ సమ్మేళనం..





**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** సమాజ శ్రేయస్సు కోసం హిందువులు ఏకతాటిపై నడవాలని జగద్గిరిగుట్ట కేదరీనాథ్ క్షేత్ర దిపతి శివరుద్ర సాధువు,విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ సత్సంగ్ ప్రమోద్ పండరీనాథ్,ఎంజీఐటి ప్రొఫెసర్ సుధారాణి,లు పేర్కొన్నారు.ఆదివారం కిస్మాత్ పూర్ లో హిందూ సమ్మేళనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రాంతాలకు చెందిన వేల మంది హిందూ సోదరీ,సోదరులు తరలివచ్చారు.ఈ హిందూ మహాసమ్మేళనానికి ముఖ్యఅతిథిగా జగద్గిరిగుట్ట కేదరీనాథ్ క్షేత్ర దిపతి శివరుద్ర సాధువు, విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ సత్సంగ్ ప్రమోద్ పండరీనాథ్,ఎంజీఐటి ప్రొఫెసర్ సుధారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పురాణాలు,ఇతిహాసాలు, సంప్రదాయాల ప్రభావంతో సనాతన ధర్మం ప్రారంభమైందని,ఈ సనాతన ధర్మం ప్రతి రూపమే హిందూ సమ్మేళనం అన్నారు.ముఖ్యంగా సనాతన ధర్మం పాటించినప్పుడే సమాజం బాగుంటుందన్నారు.హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని వారు సూచించారు. హిందువులంతా సంఘటితమైతే సమీప భవిష్యత్‌లో భారత్ విశ్వగురుస్థానంతో పూర్వవైభవాన్ని సంతరించుకోవడం ఖాయమన్నారు.ఇప్పటికే కొంత మంది వారి విధానాల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.అందులో యువత ముందుకు రావడంతో వారి విధానాలకు బానిసలుగా మారుతున్నారని పేర్కొన్నారు .ఇలాంటి విధానాలు మంచివి కావన్నారు.రోజురోజుకు దేశంలో హిందువులపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, అదేవిధంగా గోహత్యలు,మతమార్పిడి వంటివి జరుగుతున్నాయని అలాంటివి ఆపాలంటే ప్రతి ఒక్కరూ సంకల్పంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని సూచించారు. హిందువు అనేది ఒక మతం కాదు ఒక జాతి అని అన్నారు.ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిది అని అన్నారు. భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు.అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండాలని,అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.మహాభారత, భగవద్గితను చదివి అహింసను వదలాలన్నారు.

## అక్షయ తృతీయను పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ..



**మణికొండ,ఏప్రిల్19(సూర్యరేఖ)** ఆర్యవైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని మణికొండ మహిళా విభాగం అధ్యక్ష,కార్యదర్శి కోశాధికారి స్నేహ,మహాలక్ష్మి,దేవి ప్రియలు అన్నారు.ఆదివారం వారి ఆధ్వర్యంలో అక్షయ తృతీయను పురస్కరించుకొని మణికొండలోని బీఆర్‌సీ వద్ద 150 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సేవ చేయడంలో ఎప్పుడు ఆర్యవైశ్యులు ముందంటారని మహిళ యూనిట్ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్,కార్యదర్శి సాయిరాం,జిల్లా మహిళ విభాగం కార్యదర్శి చైతన్య,శ్రావణ్,మాధవ్,కారుణ్యమూర్తి,కృష్ణ,విజయ్,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ గుడికి ఆర్థిక సాయం..

యతిన్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెగావతి రవి నాయక్..



**శివంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని బీమ్లా తండాలో నిర్మిస్తున్న సేవలాల్ గుడికి లింగోజిగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు యతిన్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెగావత్ రవి రూ.5వేలు తన సొంత నిధుల నుండి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సేవలాల్ గుడి నిర్మాణానికి తన వంతు బాధ్యతగా ఆర్థిక సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భీమ్లా తండా నాయకులు దుర్గ నాయక్,యతిన్ ట్రస్ట్ సభ్యులు,తాండ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పరిష్కారానికి ఎల్లవేళలా కృషి..

పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళి గౌడ్..



**శివంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ మరియు గ్రామ పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో 7వ వార్డులో నీటి సమస్య దృశ్య బోర్ వేయించడం జరిగింది.ఈ కార్యక్రమ ంలో మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి,ఉపసర్పంచ్ గొల్ల స్వామి,గ్రామ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,బొమ్మిడాల శంకర్,పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పెద్దపులి ఆంజనేయులు,ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గుర్రాల బాలేష్, సీనియర్ నాయకులు పిల్లి వెంకటయ్య,గొల్ల ఐలయ్య,వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి,పిల్లి మధు, తలారి హనుమంత,మాజీ వార్డు సభ్యులు కరుణాకర్ రెడ్డి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గులయ్య గారి రవి,ఆలయ కమిటీ కోశాధికారి కమ్మరి మధు,సభ్యులు పెద్దపులి కృష్ణ,యువ నాయకులు పెద్దపులి సతీష్,దినేష్ రెడ్డి గారు శివశంకర్,తలారి అశోక్,పిల్లి రవికళ్యాణ్,పెద్దపులి నరేష్ ,పెద్దపులి లక్ష్మణ్,గ్రామ పెద్దలు మరియు గ్రామ యువకులు ఉన్నారు.

# హిందువులు సంఘటితం చేయడానికే హిందు సమ్మేళనం..



బాబుల్ రెడ్డినగర్ హిందూ సమ్మేళనంలో భాగ్యనగర్ విభాగ్ ఆర్ఎస్ఎస్ సహకార్యవాహ వర్కల క్రిష్ణ

ఆకట్టుకున్న శ్రీవిద్యా నికేతన్ విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు.



**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** దేశంలోని హిందుత్వాన్ని సంఘటితం చేయడమే రాష్ట్రీయ స్వయం సేవక్ ఏకైక లక్ష్యమని భాగ్యనగర్ విభాగ్ ఆర్ఎస్ఎస్ సహకార్యవాహ వర్కల క్రిష్ణ ఉద్ఘాటించారు.హిందుత్వం ఎవరికి వ్యతిరేకం కాదని, సమాజమే సంఘం..సంఘమే సమాజం కావాలన్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగత్ ఆకాంక్షతో సనాతన ధర్మం పరిరక్షణకు హిందువులను సంఘటితానికే హిందూ సమ్మేళనాలు దేశా వ్యాప్తంగా పండుగాల కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం బాబుల్ రెడ్డి నగర్ బొడ్డురాయి కూడలిలో బాబుల్ రెడ్డినగర్, మార్కండేయనగర్,రామక్రిష్ణ హిల్స్,సాయిబాబా నగర్ హిందు బంధువల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ధర్మాచార్య పీఠం భాగ్యనగర్ కు చెందిన శ్రీకమలేష్ దాస్ జీ మహారాజ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు.ప్రధాన వక్తగా పాల్గొన్న వర్కల క్రిష్ణ ఈసందర్బంగా మాట్లడుతూ..హిందూ సమ్మేళనం సభకు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులకు,సోదర,సోదరీమణులకు, యువతీ,యువకులు హాజరకావడం సంతోషంగా ఉందన్నారు.ఈ సమ్మేళనం ఏ ఒక్కరికో వ్యతిరేకం కాదని,హిందువు తాను హిందువుగా తెలుసుకోవడంతో పాటు సంస్కృతిని గౌరవించుకోకునే ఆత్మీయ కలయిక అన్నారు. సనాతన ధర్మం మనకు నేర్పిన వసుధైక కుటుంబం మనది, ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే స్ఫూర్తితోనే ముందుకు సాగాలన్నారు. వేల సంవత్సరాల నుండి ఈ నేల మీద ధర్మం,సత్యం, అహింస, కరుణ అనే విలువలు ఇంకా బతికే ఉన్నాయని,మనలో మనకు పడక మహ్మదీయులు, ఆంగ్లేయుల చేతుల్లో దేశం నలిగిన చరిత్రను గుర్తు చేశారు.తల్లిదండ్రులను దైవంగా చూడమని చెప్పిన సంస్కృతిని ఒంటబట్టించుకున్న వారు దేశాన్ని పరిరక్షించగలుగుతారనే సత్యాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించడం హిందు సంస్కృతి యొక్క గొప్పతనమని తెలిపారు.ఈ కోవలో చెట్టుని, పుట్టని, నదిని,గోవుని దైవంగా భావించేది హిందువులు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. అలాగే అతిథి దేవో భవ అని చెప్పి,ఇంటికి వచ్చిన వారిని ఆదరించమని నేర్పిన సంప్రదాయం కలిగిన భారయులుగా ప్రస్తుత యుద్ధం జరుగుతున్న దేశాలకు నేనున్నానని భారతదేశం ప్రపంచానికి చాటుతున్న వైనం మనం ఎవ్వరికి వ్యతిరేకం కాదని చెప్పకనే చెబుతుందని వెల్లడించారు.అదే భారతీయ హిందువుల సర్వే జనాః సుఖినో భవంతుగా నిత్యం ప్రార్థించే గొప్పతనమన్నారు.సామాజిక ఐక్యతోనే హిందుత్వం బలీయమైన శక్తగా ఎదుగుతుందని చెప్పారు.హిందూ ధర్మం ఎప్పుడూ"కలిసి బతుకు, కలిసి వృద్ధి చెందు"చాటుతుందని,ఇతరులకు కీడు చేయాలనే ఆలోచన చేయదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా స్థానిక శ్రీవిధ్యానికేతన్ స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు రామ్ డ్యాన్స్ అకాడమీ సౌజన్యంతో ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు సమ్మేళనానికి హాజరైన ప్రతి ఒక్కరి మనస్సు దోచాయి.చిన్నారుల్లోని దేశ భక్తిని, భారత దేశ ఔనత్యాన్ని చాటిన మహానీయుల చరిత్రను కళ్లకు కట్టిందని చెప్పవచ్చు.హిందూ సమ్మేళనం నిర్వాహక కమిటీ అధ్యక్షుడు వలకొండ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి సిద్దిరాల సంతోష్,కోశాధికారి చెన్న శ్రీమ్, మల్లేష్ కురుమ,స్థానిక నాయకులు ఎస్.వెంకటేష్ కురుమ,చేడం వెంకటరమణ గుప్త,సోమ శ్రీనివాస్ గుప్త,సంతోష్ గౌడ్,రమేష్ రెడ్డి,శంకర్, శివకుమార్,నరేష్,శివరాజ్,రాజ్ కుమార్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి చూపూ.. జగిత్యాల సభవైపే

**జగిత్యాల :** అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రెండున్నరేళ్లలో ఏ ఒక్క వాగ్దానాన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయింది. పైగా అన్ని వర్గాలనూ మభ్యపెడుతున్నది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. క్షేత్రస్థాయిలో ఆ పార్టీ నాయకులకు చేదు అనుభవం కూడా ఎదురవుతున్నది. మరోవైపు పార్టీలోనూ సీనియర్లను కాదని ఫిరాయింపు దారులకు ప్రాధాన్యం ఇస్తుండడంపైనా అసహనం కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లోనే మాజీమంత్రి, సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, పార్టీ ఫిరాయింపుదారులకు అందలం ఎక్కిస్తూ కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన నాయకులు, కార్యకర్తలను చిన్నచూపు చూడడాన్ని నిరసిస్తూ ఇటీవలే కాంగ్రెస్‌ను వీడడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి పనిచేయడానికి జీవన్ రెడ్డి సమ్మతిని తెలియజేశారు. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సర్కారు ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమరశంఖం పూరిస్తూ, జీవన్‌రెడ్డిని తమతో కలుపుకొని కాంగ్రెస్‌పై యుద్ధం చేసేందుకు ఈ నెల 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని వారం క్రితమే నిర్ణయించగా, అప్పటి నుంచే అందరి చూపూ సభపైనే నెలకొన్నది.



### కేసీఆర్ ప్రసంగంపైనే ఆసక్తి

జగిత్యాల జిల్లాలోని 20 మండలాల పరిధిలోని గులాబీ శ్రేణులు పల్లెలు, పట్నాల్లోని గడప గడపకూ కలియదిరుగుతూ, సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, విజయవంతం చేయాలని కోరుతున్నారు. ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, మళ్లీ పోరాటం చేస్తేనే తెచ్చుకున్న తెలంగాణలో తిరిగి బాగుపడుతామని, అందుకు కేసీఆర్ జగిత్యాల సభతోనే నాంది పడుతుందని పేర్కొంటున్నారు. కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళ సంఘాలు, రైతుసంఘాలతో గులాబీ శ్రేణులు సమావేశాలు నిర్వహించి సభను విజయవంతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఇక జగిత్యాల జైత్రయాత్ర బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్ హాజరవుతుండడంతో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఉన్నారు.

దాదాపు ఏడాది తర్వాత కేసీఆర్ సభలో పాల్గొనేందుకు వస్తుండడం, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని నేపథ్యంలో కేసీఆర్ ప్రసంగం ఎలా ఉంటుంది? సమస్యలను ఆయన ఏవిధంగా అడ్రస్ చేయనున్నారు? అనే విషయాలపై చర్చిస్తున్నారు. పదునైన ప్రసంగం, ఘాటైన పదజాలం, అచ్చతెలంగాణ జాన తనం కలగలిపి సాగే కేసీఆర్ ప్రసంగాన్ని మరోసారి వినేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. రైతు భరోసా మూడు సార్లు అందకపోవడం, రైతు బీమా సైతం సందిగ్ధంలో పడడం, రైతుకూలీలకు ప్రభుత్వ సాయం ఇప్పటి వరకు కార్యరూపం దాల్చకపోవడం, నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఉద్యోగాల ప్రకటన లేకపోవడం, జాబ్ క్యాలెండర్ ప్రకటన చేయకపోవడంతో ఆయా వర్గాల ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారు. ఇక రేషన్‌కార్డుల తొలగింపు, కరెంట్ కోతలు తదితర అంశాలపై సైతం ప్రజలు కోపాన్ని ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పెన్షనర్లకు ఇప్పటి వరకు వారి జీపీఎఫ్ ఇతర బెనిఫిట్స్ లేకపోవడం, అనారోగ్యానికి వైద్యం చేయించుకునే స్థితి సైతం లేకపోవడంతో వారు సైతం ప్రభుత్వంపై పట్టరాని కోపంతో ఉన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు జగిత్యాల సభకు తరలివచ్చేందుకు రెడీ అవుతున్నారు. కుల సంఘాలు, విద్యార్థులు, పీఆర్సీ నుంచి మొదలు కొని ఎలాంటి ప్రయోజనాల అమలుకు నోచుకోని ప్రభుత్వ ఉద్యోగులు సభపై ఆసక్తి చూపుతున్నారు. రేవంత్‌రెడ్డిని నమ్మిమోసపోయామని వారంతా వాపోతున్నారు. కేసీఆర్ జగిత్యాల సభలో తమ సమస్యలను అడ్రస్ చేస్తే వాటికి పరిష్కారం లభించే అవకాశం ఉందని, ఒకవేళ పరిష్కారం లభించకపోయినా, భవిష్యత్‌లో కేసీఆర్ సర్కార్ వచ్చాకైనా తమకు ప్రయోజనం కలుగుతుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

### జీవన్‌రెడ్డి చేరికపైనా

సీనియర్ నాయకుడు, మాజీమంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతుండడంపై ప్రజల్లోనూ, విశ్లేషకుల్లోను ఉత్సుకత నెలకొంది. రైతు నాయకుడిగా, నిజాయితీ పరుడైన రాజకీయవేత్తగా జీవన్‌రెడ్డి పేరు సంపాదించారు. ఉమ్మడి కరీంనగర్‌తో పాటు, ఉత్తర తెలంగాణలో కీలక నాయకుడిగా ఉన్నారు. ప్రజాసంబంధాలు కలిగిన అనుభవజ్ఞుడైన నాయకుడు బీఆర్ఎస్‌లో చేరుతుండడం, అటు బీఆర్ఎస్‌కు, ఇటు జీవన్‌రెడ్డికి ఇద్దరికి కలిసి వస్తుందన్న చర్చ నడుస్తున్నది. జీవన్‌రెడ్డికి సైతం జగిత్యాల జిల్లాతో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, అనుచరులు ఉండడంతో వారు సైతం తమ పరిధిలో సమావేశాలు నిర్వహించుకొని సభను విజయవంతం చేసే దిశగా పనిచేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకున్నా జగిత్యాల సభ ముచ్చటనే వినిపిస్తుండడం విశేషం. ఒకవైపు బీఆర్ఎస్ శ్రేణులు, మరో వైపు జీవన్‌రెడ్డి అనుచరులు, రైతులు, కార్మికులు, యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు సభపై ఆసక్తిచూపుతున్న నేపథ్యంలో 'జైత్రయాత్ర' జన ప్రభంజనాన్ని సృష్టించే పరిస్థితులు కనిపిస్తున్నాయన్న వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

### గులాబీమయం

జగిత్యాల జిల్లా కేంద్రం గులాబీమయమైంది. మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఈ నెల 20న బీఆర్ఎస్‌లో చేరుతున్న నేపథ్యంలో జిల్లాకేంద్రంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఎటు చూసినా గులాబీ శ్రేణులతో సందడి కనిపిస్తున్నది. జిల్లా కేంద్రంలోని ప్రతీ రోడ్డులో పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎటు చూసినా కేసీఆర్, కేటీఆర్, జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, విద్యాసాగర్‌రావు, దావ వసంత, కార్యకర్తలు, నాయకుల ఫొటోలతో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు కనివిందు చేస్తున్నాయి.

## రామాయంపేటలో వడగళ్ల వాన..

రైతును ముంచిన వడగండ్ల వాన

చేలల్లో వరి పైర్లు నేలపాలు..

రోడ్లపై ఆరబోసిన పంట తడిసి..

చేతికందిన ధాన్యం కూటికి రాకుండా..

కర్షకుల కంట' కన్నీ'రు..!!

ఆందోళనలో అన్నదాతలు





**రామాయంపేట,ఏప్రిల్19(సూర్యరేఖ)**అకాల వర్షం బీభత్సం సృష్టించింది.అప్పటిదాకా ఎండలు..ఒక్కసారిగా ఊహించని విధంగా ప్రకృతి కన్నెర్ర చేసింది.గంటల్లోనే చేతికందిన పంట నేలరాలి రైతాంగని నష్టాల్లో ముంచెత్తింది.రామాయంపేటతో పాటు ఝాన్సీ లింగాపూర్ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నాటి భారీ వర్షం రైతాంగాన్ని కంటతడి పెట్టించింది.ఈదురు గాలుల బీభత్సం,కుండ పోత వర్షంతో రోడ్లపై ఆరబోసిన వరి మొక్కజొన్న పంటలు నీటిలో కొట్టుకపోయాయి. సంచుల్లో నింపి కాంట పెట్టేందుకు ఉంచిన ధాన్యం తడిసిపోయింది. మరోవైపు గాలులు,వడగళ్లతో చేలల్లో వరి పైర్లు నేలపాలయ్యాయి.పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు నష్టాన్ని మిగిల్చింది. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి..

కేసీఆర్ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర

మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్

బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్



**రాజేంద్రనగర్,ఏప్రిల్19(సూర్యరేఖ)** ఈనెల 20వ తేదీన జగిత్యాలలో జరుగనున్న కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ పిలుపునిచ్చారు.ఆదివారం బాబుల్ రెడ్డినగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్.వెంకటేష్ మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్లలో ఆదర్శవంతమైన పాలన అందించారని తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల బహిరంగ సభను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం,అత్యంత నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారని ఎస్.వెంకటేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి బీఆర్ఎస్ పార్టీని స్థాపించి అనేక పోరాటాలు చేసి తన ప్రాణాలను పణంగా పెట్టి , అమరవీరుల త్యాగాలతో రాష్ట్రాన్ని ??సాధించిన కేసీఆర్ గొప్ప పరిపాలనాదక్షకుడని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ దేశానికే ఆదర్శమని కొనియాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతుందని వివరించారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.ఇచ్చిన హామీల గురించి నిలదీస్తే బీఆర్ఎస్ నాయకులను వేదింపులకు గురిచేస్తూ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలు మళ్లీ సంతోషంగా ఉండాలంటే రేవంత్ పోవాలి..కేసీఆర్ రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా జగిత్యాల సభను లక్షలాది మందితో విజయవంతం చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.

# బిజినెస్

### కొత్త ఫోన్: ఒప్పో ఎఫ్33 సిరీస్ వచ్చేసింది..



న్యూఢిల్లీ: ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ ఒప్పో తన ఎఫ్33 5జీ సిరీస్ స్మార్ట్‌ఫోన్లను భారత మార్కెట్లో లాంచ్ చేసింది. 'ఒప్పో ఎఫ్33 5జీ', 'ఒప్పో ఎఫ్33 5జీ ప్రో' అనే రెండు మోడళ్లు ఉన్నాయి. వీటిలో 6.57 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ (ఎఫ్‌హెచ్‌డీం) రిజల్యూషన్‌తో పాటు 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ గల అమోలెడ్ డిస్‌ప్లేను ఉంది. రెండు ఫోన్లు కూడా 50ఎంపీ ం 2ఎంపీ డ్యూయల్ రియర్ కెమెరా, 50ఎంపీ సెల్ఫీ కెమెరా కలిగి ఉన్నాయి. 4కే వీడియో రికార్డింగ్ లేటెస్ట్ అండ్ పవర్ ఫుల్ ఏఐ కెమెరా ఫీచర్స్ ఉన్నాయి. 7000 ఎంఏహెచ్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఉంది. 80డబ్ల్యూ ఫాస్ట్ ఛార్జ్ సపోర్ట్ చేస్తోంది. ఐపీ66, ఐపీ68, ఐపీ69కే ప్రీమియం డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెంట్ సపోర్ట్‌లున్నాయి. ఈ రెండు ఫోన్లు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లో ఏప్రిల్ 26 నుంచి సేల్‌కు అందుబాటులో ఉంటాయి. ఒప్పో ఎఫ్33 5జీ ధర: 6జీబీ ర్యామ్ ం 128జీబీ స్టోరేజ్ కలిగిన వేరియంట్ ధర రూ. 31,999గా ఉంది. 8జీబీ ర్యామ్ ం 128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 34,999, 8జీబీ ర్యామ్ ం 256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 37,999గా ఉన్నాయి. ఒప్పో ఎఫ్33 ప్రో 5జీ ధర: 8జీబీ ం 128జీబీ వేరియంట్ ధర రూ.37,999, 8జీబీ ం 256జీబీ వేరియంట్ ధర రూ.40,999గా ఉన్నాయి.

### స్మార్ట్‌ఫోన్‌ల్లో 'ఆధార్' ప్రీ-ఇన్‌స్టాలేషన్‌పై అప్‌డేట్

స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల ప్రయోజనాలు, టెక్ కంపెనీల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో విక్రయించే యాపిల్, శామ్‌సంగ్ వంటి ప్రముఖ కంపెనీల ఫోన్లలో ఆధార్ యాప్‌ను ముందస్తుగా ఇన్‌స్టాల్ (ప్రీ-ఇన్‌స్టాలేషన్) చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ప్రస్తుతానికి పక్కన పెట్టింది. గత కొద్ది కాలంగా ఈ అంశంపై పరిశ్రమ వర్గాల్లో జరుగుతున్న చర్చకు ఈ నిర్ణయంతో తెరపడినట్లయింది. రాయిటర్స్ నివేదిక ప్రకారం, స్మార్ట్‌ఫోన్‌ల్లో ఆధార్ యాప్‌ను తప్పనిసరిగా చేర్చాలన్న ప్రతిపాదనపై యాపిల్, శామ్‌సంగ్ వంటి గ్లోబల్ టెక్ కంపెనీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ చర్చల అనంతరం స్మార్ట్‌ఫోన్లలో ఆధార్ యాప్‌ను ముందస్తుగా ఇన్‌స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేయడం సరైన నిర్ణయం కాదని కేంద్రం భావించినట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) ధ్రువీకరించింది. సాధారణంగా ఫోన్ కొన్నప్పుడు అందులో ఉండే క్యాలెండర్, కాలిక్యులేటర్ లేదా గడియారం వంటి యాప్‌ల మాదిరిగానే ఆధార్ యాప్‌ను కూడా ఫోన్ తయారీ దశలోనే ఇన్‌స్టాల్ చేయాలని ప్రభుత్వం తొలుత భావించింది. 134 కోట్ల మంది భారతీయులకు సంబంధించిన 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఆధార్) ఆధారిత సేవలను సులభతరం చేయడం దీని లక్ష్యం. ఈ ప్రక్రియ ద్వారా బ్యాంకింగ్, టెలికాం, ఇతర ప్రభుత్వ సేవలకు డిజిటల్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని భావించారు. అయితే, వినియోగదారుల గోప్యత, ఫోన్ సాఫ్ట్‌వేర్ పనితీరుపై ఇది ప్రభావం చూపుతుందని కంపెనీలు ఆందోళన వ్యక్తం చేశాయి. గతంలో సంచార్ సాథీ (మోసాలను నివేదించే యాప్)ను 90 రోజుల్లోగా అన్ని మొబైళ్లలో ఇన్‌స్టాల్ చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పుడు కూడా మొబైల్ కంపెనీల నుంచి ఇలాంటి ప్రతిఘటనే ఎదురైంది.

# మెటాలో భారీ లేఆఫ్‌లు..
# 16,000 మందిపై వేటు?

సోషల్ మీడియా దిగ్గజం మెటా ప్లాట్‌ఫార్మ్స్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది. రాబోయే నెలల్లో సుమారు 16,000 మంది ఉద్యోగులను తొలగించాలని కంపెనీ యోచిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా మొదటి దశ మే 20న ప్రారంభం కానుందని, తొలి విడతలోనే దాదాపు 8,000 మంది ఉగ్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని రాయిటర్స్ నివేదిక పేర్కొంది. ఇది మెటా ప్రపంచ శ్రామిక శక్తిలో సుమారు 10 శాతం వంతు కావడం గమనార్హం. మార్క్ జుకర్‌బర్గ్ నాయకత్వంలోని మెటా, ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. భవిష్యత్తులో కార్యకలాపాలను మరింత ఆటోమేషన్ చేసే దిశగా కంపెనీ తన శ్రామిక శక్తిని పునర్నిర్మిస్తోంది. కేవలం ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కోసమే ఏడాదికి సుమారు 135 బిలియన్ డాలర్ల భారీ వ్యయాన్ని కంపెనీ ప్రణాళిక చేస్తోంది. ఈ వ్యూహాత్మక మార్పుల వల్లే ప్రస్తుత ఉద్యోగ కోతలు అనివార్యమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 2022, 2023 మధ్య కాలంలో మెటా దాదాపు 21,000 మంది ఉద్యోగులను తొలగించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అధిక విస్తరణ, తదనంతర ఆర్థిక మందగమనం వల్ల ఆ నిర్ణయాలు తీసుకున్నట్లు అప్పట్లో కంపెనీ వెల్లడించింది. తాజాగా ఇప్పుడు ఏఐ పురోగతి, ఉద్యోగుల ఉత్పాదకతను ప్రాతిపదికగా తీసుకుని తుది జాబితాను ఎగ్జిక్యూటివ్‌లు సిద్ధం చేస్తున్నారు. నిర్వహణ




ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, స్టాక్ మార్కెట్‌లో కంపెనీ పనితీరును మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ లేఆఫ్‌లు సాగనున్నాయి. 2026 చివరి నాటికి మరిన్ని ఉద్యోగ కోతలు ఉండే అవకాశం ఉందని, దీనివల్ల ప్రభావితమయ్యే మొత్తం ఉద్యోగుల సంఖ్య 16,000కు చేరుకోవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ పరిణామం ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో మరోసారి తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది.

## కాగ్నిజెంట్ సీఈవోకి భారీ వేతనం.. రూ.కోట్లలో హైక్

కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ ఎస్ 2025 సంవత్సరానికిగాను మొత్తం 10.6 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 88.5 కోట్లు) వేతనాన్ని అందుకున్నారు. ఇది మునుపటి ఏడాదితో పోలిస్తే దాదాపు 29 శాతం పెరుగుదల కావడం గమనార్హం. ఈ వేతనంలో 1.3 మిలియన్ డాలర్లు బేసిక్ పే, 4.3 మిలియన్ డాలర్లు నగదు ప్రోత్సాహకం, 4.9 మిలియన్ డాలర్ల ఆర్ఎస్‌యూ (ఈక్విటీ పరిహారం) చెల్లింపులు ఉన్నాయి. అయితే, ఆయన టార్గెట్ టోటల్ డైరెక్ట్ కాంపెన్సేషన్ 19 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువగా ఉంది. ఎందుకంటే పనితీరు ఆధారిత పీఎస్‌యూ (గ్రాంట్లు) భవిష్యత్తులో లభించనున్నాయి. కాగా, ఇదే ఏడాది భారత ఐటీ రంగంలో అత్యధిక వేతనం పొందిన సీఈఓగా హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ సి.విజయకుమార్ (10.8 మిలియన్ డాలర్లు) నిలవగా, ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్ రూ. 80.6 కోట్లు, విప్రో సీఈఓ శ్రీనివాస్ పల్లియా రూ. 53.6 కోట్లు ఆర్జించారు. కంపెనీ ఆర్థిక పనితీరు విషయానికొస్తే, కాగ్నిజెంట్ 2025లో అంచనాలను మించి రాణించింది. కృత్రిమ మేధ (ఏఐ), నైపుణ్యం కలిగిన మానవ వనరులు, భారీ ఒప్పందాలపై పెట్టుబడులు పెట్టడం ద్వారా కంపెనీ




ఆదాయం 7 శాతం పెరిగి 21.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆపరేటింగ్ మార్జిన్ కూడా కంపెనీ అంచనా వేసిన 15.3–15.7 శాతం కంటే మెరుగ్గా 15.8 శాతంగా నమోదైంది. గతంలో ఎదుగుదల విషయంలో వెనుకబడిన తమ సంస్థ, ఇప్పుడు ప్రత్యర్థి కంపెనీల మధ్య అగ్రస్థానానికి చేరుకుందని రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కంపెనీ సీఎఫ్ఓ జతిన్ దలాల్ కూడా తన లక్ష్యం కంటే అధికంగా 6.6 మిలియన్ డాలర్ల పరిహారాన్ని అందుకున్నారు. ఇక కంపెనీలోని వేతన వ్యత్యాసాల విషయానికి వస్తే, సీఈఓ వేతనానికి, సాధారణ ఉద్యోగి వేతనానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్ ఉద్యోగి సగటు వేతనం 45,138 డాలర్లుగా ఉండగా, సీఈఓ వేతన నిష్పత్తి 477:1గా నమోదైంది. అమెరికాలో సగటు ఉద్యోగి వేతనం 1,40,739 డాలర్లుగా ఉండటంతో అక్కడ నిష్పత్తి 153:1గా ఉంది. అయితే, జీవన వ్యయ సర్దుబాటు చేయకుండా లెక్కిస్తే, భారతీయ ఉద్యోగి సగటు వేతనం కేవలం 14,136 డాలర్లు (సుమారు రూ. 11.8 లక్షలు) మాత్రమే. ఈ క్రమంలో సీఈఓ, భారతీయ ఉద్యోగి వేతన నిష్పత్తి అత్యధికంగా 1,523:1గా ఉండటం గమనార్హం. ప్రస్తుతం కాగ్నిజెంట్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 3,51,600 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ఇందులో మెజారిటీ వాటా భారత్‌దే కావడం విశేషం. మన దేశంలో 2,56,900 మంది ఉద్యోగులు ఉండగా, ఉత్తర అమెరికాలో 41,600 మంది, యూరప్‌లో 14,600 మంది, బ్రిటన్‌లో 7,800 మంది పనిచేస్తున్నారు. కంపెనీ తన మార్జిన్లను మెరుగుపరుచుకుంటూ ఆదాయ వృద్ధి అంచనాలను 4 శాతం నుండి 6.5 శాతానికి పెంచడం, భవిష్యత్తులో ఐటీ మార్కెట్లో సంస్థ మరింత పట్టు సాధిస్తుందనే సంకేతాలను ఇస్తోంది.

## టీ20ల్లో సంచలనం.. వైభవ్ వికెట్‌తో
# చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..!

పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్. ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(ఖబశ్రీఎవవజూ ˜ఘఋఋజ) రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు.

### అగ్రస్థానంలో అర్ష్‌దీప్

భారత బౌలర్లలో అందరికంటే తక్కువగా151 ఇన్నింగ్స్‌ల్లో రెండొందల వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జయదేవ్ ఉనాద్కాట్(162 ఇన్నింగ్స్‌లు), షమీ (165 ఇన్నింగ్స్‌లు)లు నాలుగు, ఐదు స్థానాలు దక్కించుకున్నారు. అంతర్జాతీయంగా చూస్తే.. డ్వేన్ బ్రావో (వెస్టిండీస్), సునీల్ నరైన్(వెస్టిండీస్).. భారత బౌలర్లు భువనేశ్వర్ కుమార్, అమిత్ మిశ్రా, అశ్విన్, హార్దిక్ పాండ్యాలు సైతం రెండొందల వికెట్ల వీరుల జాబితాలో ఉన్నారు.




## అజింక్య రహానే చెత్త రికార్డు.. ఐపీఎల్ చరిత్రలోనే

ఐపీఎల్-2026లో కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే తన పేలవ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఈ ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రహానే ఖాతా తెవకుండానే పెవిలియన్‌కు చేరాడు. రాజస్తాన్ పేసర్ నంద్రీ బర్గర్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి రహానే ఔటయ్యాడు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రహానే గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. తద్వారా ఈ వెటరన్ ఆటగాడు ఓ అవాంఛనీయ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఓపెనర్‌గా రహానే నిలిచాడు. రహానే ఇప్పటివరకు 12 సార్లు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ పార్థివ్ పటేల్(11) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో పార్థివ్‌ను రహానే అధిగమించాడు.



# స్పోర్ట్స్

## 'ఆడందే ఆరెంజ్ క్యాప్ రేసులో ఉంటానా?'

సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన స్ట్రైక్‌రేట్‌పై వస్తున్న విమర్శలకు క్లాసెన్ గట్టిగానే బదులిచ్చాడు. తన పని బ్యాటింగ్ చేయడం



మాత్రమేనని, స్ట్రైక్‌రేట్ ఇతర విషయాలు పెద్దగా పట్టించుకోనని తెలిపాడు. అయితే స్ట్రైక్‌రేట్ విషయంలో విమర్శలు వస్తున్నప్పటికీ ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆరు మ్యాచ్‌ల్లో 283 పరుగులు సాధించిన క్లాసెన్ ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉండడం కొసమెరుపు. ఈ నేపథ్యంలోనే సీఎస్‌కేతో మ్యాచ్ అనంతరం క్లాసెన్ మాట్లాడాడు. 'నా పని బ్యాటింగ్ చేయడమే. ఆ బాధ్యతలు సక్రమంగా నిర్వ ర్తిస్తున్నా. అయితే ఈ సీజన్‌లో నా స్ట్రైక్‌రేట్ విషయంలో విమర్శలు వస్తున్న సంగతి నాకు తెలుసు. కానీ నా బ్యాటింగ్‌తో జట్టుకు ఎంత ఉపయోగపడుతున్నాననేదే నాకు ముఖ్యం. స్ట్రైక్‌రేట్‌పై చింత లేదు. ఎందుకంటే క్రీజులో కుదురుకుంటేనే పరుగుల వస్తాయి.

అంతేకానీ కేవలం స్ట్రైక్‌రేట్‌పైనే దృష్టి సారిస్తే పరుగులు చేయడం సంగతి అటుంచితే జట్టుకు నష్టం చేకూరుతుంది. పరిస్థితులకు తగ్గట్లు ఆడుతానే తప్ప ప్రతీసారి బ్యాట్ నుంచి మెరుపులు రావాలంటే కష్టమే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతగా ఆడాలి. ఆ పనిని నేను సరిగ్గానే చేస్తున్నా. అయినా నేను ఆడందే ఆరెంజ్‌క్యాప్ రేసులో టాప్‌లో ఉంటానా? ఇక కేప్‌టౌన్‌లోని ఐ జిమ్‌లో కండ్లకు సంబంధించి నేను తీసుకున్న శిక్షణ ఒత్తిడిని దూరం చేసింది. కేవలం రోజు 10 నిమిషాల పాటు క్రమం తప్పకుండా శిక్షణ తీసుకోవడం చాలా ఉపయోగపడింది.' అని చెప్పుకొచ్చాడు. సీజన్‌లో భాగంగా ఎస్ఆర్‌హెచ్ మూడో విజయాన్ని నమోదు చేసకుంది. శనివారం సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. అభిషేక్, క్లాసెన్‌లు అర్ధసెంచరీలతో రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులకు పరిమితమైంది. మూడు విజయాలతో పట్టికలో నాలుగో స్థానానికి చేరిన ఎస్ఆర్‌హెచ్ తన తర్వాతి మ్యాచ్ ఏప్రిల్ 21న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది.


## ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం.. 'మహావతార్ పరశు రామ్' మోషన్ పోస్టర్ రిలీజ్


భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశు రామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది. కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం.



## ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా!

భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## నభా నటేశ్ నాగబంధం మూవీ.. మరో సాంగ్ రిలీజ్

విరాట్ కర్ణ, నభా నటేశ్, ఐశ్వర్య మీనన్ ప్రధానపాత్రల్లో వస్తోన్న మూవీ నాగబంధం. ఈ మూవీకి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఈ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌తో పాటు టీజర్ కూడా చేశారు. వీటికి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీని ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి మరో సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. సుర సుర అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. కనకవ్వ, నల్గొండ గద్దర్, అనురాగ్ కులకర్ణి, కాల భైరవ, మంగ్లీ, సాహితి చాగంటి ఆలపించారు. ఈ పాటను జునైద్ కుమార్, అభే కంపోజ్ చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జులై 3న థియేటర్లలో రిలీజ్ కానుంది.



## 17 రోజుల్లో రూ.200 కోట్లు.. రికార్డులు బద్దలు కొడుతున్న 'వాళా2'

ఇంటర్నెట్‌డెస్క్: మలయాళ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది 'వాళా2'. కొత్త నటీనటులతో సావిన్ ఎస్ఏ రూపొందించిన ఈ మూవీ ఇప్పటివరకూ రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మలయాళ ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలో కేవలం 17 రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టం విశేషం. 'వాళా2' బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లు మార్కును దాటడంతో మరో రికార్డును కూడా సృష్టించింది. మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-5 చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ మూవీ కన్నా ముందు నెం.1 స్థానంలో లోక చాప్టర్1: చంద్ర' (రూ.300 కోట్లు) ఉండగా ఆ తర్వాత 'ఎల్2: ఎంపురాన్', 'మంజుమ్మల్ బాయ్స్', 'తుడరుమ్', చిత్రాలు ఉన్నాయి. 'వాళా' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన చిత్రమే 'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బ్రోస్'. హషీర్, అలన్, అజిన్, వినాయక్ అనే విద్యార్థుల జీవితంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ చిత్రం. రూ.5కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఏప్రిల్ 2న మలయాళంలో విడుదలైంది. తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రానికి ఒక నిర్మాత కావడం గమనార్హం. మలయాళంలో హిట్ అయిన నేపథ్యంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఏప్రిల్ 24న ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.



## సబ్‌స్క్రిప్షన్ సెగ.. క్లారిటీ ఇచ్చిన టాలీవుడ్ హీరోయిన్

రీసెంట్ టైంలో ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్‌తో యాంకర్ విష్ణుప్రియ లాంటి వాళ్లు లక్షలు సంపాదిస్తున్నారనే విషయం హాట్ టాపిక్ అయిపోయింది. ఇందులో భాగంగా రూ.399 కడితే అర్ధ నగ్న వీడియోలు పోస్ట్ చేస్తుందనే ఆరోపణలతో ఈమెపై విజయవాడలో కేసు కూడా పెట్టారు. ఈ ఫిర్యాదు మాటేమో గానీ ఈ వివాదం జరగక ముందు విష్ణుప్రియకు ఉన్న సబ్‌స్క్రైబర్స్ ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు పెరిగారు. ఈమె సంగతి పక్కనబెట్టి తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్లపై పడ్డారు. వకీల్‌సాబ్, మల్లేశం తదితర సినిమాల్లో నటించిన తెలుగు హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ పేరిట లక్షల సంపాదించేస్తుందని విష్ణుప్రియని వదిలేసి ఈమెపై పడ్డారు. దీంతో తప్పక ఈ వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది. తను ఈ సబ్‌స్క్రిప్షన్‌ని మొదలుపెట్టింది అంతా ఓ కమ్యూనిటీలా కలిసి ఉండేందుకే అని చెప్పుకొచ్చింది. అలానే తన దినచర్యలో చేసే వాటి గురించి చెప్పేందుకే ఈ సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టానని చెబుతూ.. గతేడాది ఏప్రిల్ 7వ తేదీన పోస్ట్ చేసిన వీడియోని ఇప్పుడు షేర్ చేసింది. ఈ వీడియోలో అనన్య.. ఓం నమః శివాయ మంత్రాన్ని 21 రోజులు 108 సార్లు చదివితే మనసు ప్రశాంతంగా మారుతుందని చెబుతూ కనిపించింది. అలా 2025లోనే సబ్‌స్క్రిప్షన్ గురించి వీడియో చేసి రిలీజ్ చేశానంటూ అనన్య క్లారిటీ ఇచ్చింది. ఇన్‌స్టా సబ్‌స్క్రిప్షన్ గురించి కొన్ని అనవసరమైన కామెంట్లు చూస్తున్నానని, అందుకే వివరణ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ వీడియో ద్వారా తను సబ్‌స్క్రిప్షన్‌లో గ్లామరస్ ఫొటోలు గానీ, బూతు కంటెంట్ గానీ పోస్ట్ చేయట్లేదని పరోక్షంగా చెప్పే ప్రయత్నం చేసింది. మరి ఇప్పుడైనా ఈమెపై విమర్శలు తగ్గుతాయా లేదా అనేది చూడాలి?

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,